



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com


## అనంతపురం
## శ్రీ సత్యసాయి

మంగళవారం, 29 జూలై 2025

పేజీలు 14

అక్క చెల్లెమ్మ అక్క చెల్లెమ్మ అంటున్న ఈ బ్రాండ్ ఘరానా మోసాలకు బ్రాండ్ గా వెలుగు చూస్తున్నాడు. మొన్నటి వరకు అనంతపురం పరిధిలో తనకు ఒక సొంత ఇల్లు కూడా లేదని తనపై అసత్య కథనాలు రాస్తున్నారని కాకమ్మ కథలు చెప్పిన మెరవణ బ్రాండ్. మేజర్ న్యూస్ తాజాగా రాచానపల్లి పొలానికి సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లను కూడా పొందుపరిచి మరో కథనం ప్రచురించడంతో నోరు వెల్లబెట్టినట్టు తెలిసింది. అయితే ఆ రెండు కథనాలకు సంబంధించిన లోతైన విశ్లేషణ చేస్తూ ఉండగానే బ్రాండ్ కు సంబంధించిన మరో ఘరానా మోసం ఇలా వెలుగులోకి వచ్చింది.

# మోసాలకు 'బ్రాండ్..!




సూరత్,
కోయంబత్తూర్ సేట్లకు
రూ. కోట్లలో కుచ్చుటోపి

- దుస్తుల కొనుగోలు డబ్బు అడిగితే ఆత్మహత్య బెదిరింపులు
- ఓ పోలీస్ అధికారి సహకారంతో భారీగా
- అక్రమ డబ్బు, బంగారం కోసం యథేచ్ఛగా సాగుతున్న అవే క్షుద్ర పూజలు

ప్రభుత్వానికి రూ. లక్షల్లో జీఎస్టీ,
సేల్స్ టాక్స్ పన్నుకు టోకరా

04

### డాబు, దర్పంతో విలువైన దుస్తులతో కలరింగ్

మెడలో బరువైన బంగారు చైన్ కనీసం ఓ అరకిలో ఉండేటట్టు, అదేవిధంగా చేతికి విలువైన బంగారు బ్రాస్లెట్. డాబు, దర్పం చూపించేలా కాస్ట్లీ దుస్తులతో కలరింగ్ ఇస్తాడు. తాను పెద్దపెద్ద దుస్తుల వ్యాపారాలు చేస్తున్నానని, తాను చేపట్టే హోల్సేల్ దుస్తులకు ఏపీలో మంచి గిరాకీ ఉందని ఇతర రాష్ట్రాలకు చెందిన సూరత్, కోయంబత్తూర్ సేట్లకు కబుర్లు చెప్పి ఆయన మాయలో పడేసుకుంటాడట. అంతే ఊహించని రీతిలో రూ. కోట్లు విలువైన దుస్తులకు కేవలం 10 శాతం మాత్రమే చెల్లించి తక్కిన మొత్తాన్ని అప్పుగా వారి వద్ద పెట్టి అక్కడి నుండి ఉడాయిస్తాడని తెలిసింది. అలా తెచ్చుకున్న దుస్తులను తనకు ఇష్టం వచ్చిన ధరకు ( నూటికి 90 శాతం నాసిరకం )

## అయినవారికి ఆకుల్లో..

### కళ్యాణదుర్గం రూరల్ సిఐ వంశీ,

అంగన్వాడీ టీచర్ సుధారాణి ఆమె భర్త శ్రీనివాస్‌పై సీఐ, వంశీ, జులుం.

**బాధితులపై శీత కన్ను, రాజకీయ నాయకులకు వత్తాసు.**

**13వ తేదీ కంప్లైంట్ ఇస్తే కంప్లైంట్ ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేయకుండా నిందితుల పక్షాన 19వ తేదీ కంప్లైంట్ తీసుకొని బాధితులపై కేసు నమోదు చేసిన వంశీ.**

**జిల్లా ఎస్పీని కలిసి గోడు చెప్పుకున్న బాధితులు.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఐన వారికి ఆకుల్లో చందంగా, ప్రవర్తిస్తున్నాడు కళ్యాణ్ దుర్గం రూరల్ సీఐ వంశీ. న్యాయం కోసం సీఐ వంశీ వద్దకు వస్తే న్యాయం చేయకుండా ఆపోజిట్ పార్టీ వారితో చేతులు కలిపి బాధితులకు చుక్కలు చూపించిన సిఐ, వంశీ. సార్ తమకు న్యాయం చేయాలని బాధితులు సీఐ, ప్రశ్నిస్తే మీరు ఏదైనా ప్రైవేట్ కంప్లైంట్ ఇచ్చుకోవాలని రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల నేను మీపై కేసు నమోదు చేస్తున్నానని సలహా ఇచ్చిన సీఐ వంశీ. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం రూరల్ పరిధిలో ఉన్న కొండాపురంలో, ఈనెల 13వ తేదీ అంగన్వాడీ టీచర్ సుధారాణి ఆమె భర్త శ్రీనివాసులపై ఎదురింట్లో ఉన్న, సురేష్ లాల్ కృష్ణ లు. తీవ్రస్థాయిలో గొడవ పడుతూ బాధితులను ఇబ్బందులకు గురి చేశారు. ప్రతిరోజు ఇదే విషయంపై

మిగతా 2లో



హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో

## రూ. 2 కోట్ల

### బంగారం పక్కదారి

**బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టడం, మన బంగారం భద్రమేనా, డౌటే, పలు,అనుమానాలకు తావిస్తోంది అనంతపురంలో రాంనగర్లో ఉన్న హెచ్డిఎఫ్సి బ్యాంక్, నలుగురు నిందితులు పక్కా ప్లాన్ తో రెండు కేజీల పై చిలుకు ,బంగారం పక్కదోవ, డిఎస్పి శ్రీనివాసులు పూర్తిస్థాయిలో విచారణ. నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలింపు.**

03






ఒకే ఎంట్రెన్స్ బోర్డులో శ్రీ గీతం జూనియర్ కళాశాల.. ఢిల్లీ పబ్లిక్ స్కూల్..

## నవ్విపోదురు గాక... మాకేంటి సిగ్గు..!

ఇది జిల్లా విద్యాశాఖ డొల్లతనం...!!?

అనంతపురం విద్య మేజర్ న్యూస్

అక్కడే ప్రతిష్టాత్మక ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ తరగతులు...

ప్రైవేట్ విద్యాసంస్థల బరితెగింపు అనుకోవాలా.. లేక జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య జాడ్యం అనుకోవాలో తెలియడం లేదు కానీ.. ఒకే ఎంట్రెన్స్.. అందునా ఒకే బోర్డులో శ్రీ గీతం జూనియర్ కళాశాల, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహిస్తున్నారు. అయితే ఇందులో ఏముంది అనుకుంటే పొరపాటే.

02




## తగిలితే షాక్


**గ్రీవెన్స్ కోసం వెళ్లే అర్జిదారులు జరా జాగ్రత్త.**

**రెవెన్యూ భవన్ మెట్లు ఎక్కేటప్పుడు విద్యుత్ తీగలున్నాయి.**

**అర్జిధారులు అప్రమత్తంగా లేకపోతే అంతే సంగతి.**

**జిల్లా రెవెన్యూ భవనంలో నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ తీగలు..**

**నిత్యం వేలాది మంది అర్జీదారులతో కిటకిటలాడుతున్నా పట్టని వైనం**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా సోమవారం గ్రీవెన్స్ కు అన్ని మండలాల నుండి వేలాదిమంది అర్జిధారులు రెవెన్యూ భవనంలోకి చేరుకొని వారి సమస్యల పరిష్కారం కోసం రావడం జరుగుతుంది.అయితే ఆ రెవెన్యూ భవనం పైకి వెళ్ళే మెట్ల దారిలో నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ తీగల వలన అర్జీదారులకు ప్రమాదం తలెత్తే పరిస్థితి లేకపోలేదు.నిత్యం వేలాది మంది అర్జీదారులు ప్రయాణించవలసిన దారిలో విద్యుత్ తీగలు ప్రమాదానికి గురైతే బాధ్యులెవరని అర్జిధారులు గుస గుస లాడుకుంటు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు చేరుకోవడం జరుగుతోంది.

## మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా యోగానంద కు పూర్తి బాధ్యతలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఉన్న ఎస్. దాసా నాయక్ ఆర్ జి ఎస్ ఏ శిక్షణ కార్యక్రమానికి శ్రీకాళహస్తికి ఈనెల 28 నుంచి 26 ఆగస్టు వరకు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయినా టి. యోగానందుకు పూర్తి బాధ్యతలతో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించినట్లు పంచాయతీరాజ్ పరిపాలన అధికారి బలరాం రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల ప్రజలకు సంచార సేవ చికిత్సలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని ఎర్రగుంట పీహెచ్సీ ఆధ్వర్యంలో సంచార చికిత్స ప్రోగ్రాంలో భాగంగా కనేకల్ లో సోమవారం సంచార చికిత్స ప్రోగ్రాం నిర్వహించారు. కనేకల్ మొదటి వార్డ్ కేంద్రం సచివాలయం నందు గర్భవతులకు డాక్టర్ పర్యవేక్షణలో డిపి షుగర్ చికిత్సలను అందించారు. డాక్టర్ సౌందర్య స్టాఫ్ నర్స్ బృందం పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా చంద్రమౌళి



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల నూతన ఎంపీడీవో గా పి, చంద్రమౌళి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఒక నెల రోజుల పాటు, పాత ఎంపీడీవో విజయ్ సింహ రెడ్డి స్థానంలో చంద్రమౌళి ఈ బాధ్యతలను స్వీకరిస్తున్నారు. ఎంపీడీవో విజయసింహా రెడ్డి శ్రీకాళహస్తి ట్రైనింగ్ వెళ్లారు. నెల రోజుల పాటు చంద్రమౌళి బాధ్యతలను అప్పగించారు. నూతన ఎంపీడీవో కి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెలుగుప్పలో విజయన్ సినిమా షూటింగ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు విజయన్ సినిమా షూటింగ్ సోమవారం నిర్వహించడం జరిగింది. అనంతరం హీరోతల్లి క్యారెక్టర్ చేస్తున్న కల్ప లత మాట్లాడుతూ సాయి శృతి ప్రొడక్షన్ బ్యానర్ పై హీరో జగదీష్, హీరోయిన్ సహారా హీరో హీరోయిన్లుగా ఉరవకొండ నియోజకవర్గం లో గత పది రోజులుగా సినిమా షూటింగ్ నిర్వహిస్తున్నామని అలాగే ఇంకా 10 నుండి 15 రోజులు సినిమా షూటింగ్ ఉరవకొండ నియోజక వర్గం లోని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బెలుగుప్ప గ్రామంలో ఒకరోజు షూటింగ్ కోసం వచ్చామన్నారు. షూటింగ్లో భాగంగా బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో సినిమా సన్నివేశం నిర్వహించడం జరిగింది. విజయన్ సినిమాకు డైరెక్టర్ ఆర్యన్ ఎస్కే, నిర్మాత శృతి,

## కోతకు గురైన హెచ్ ఎల్ సి ప్రధాన కాలువ అప్రమత్తమైన అధికారులు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సమీపంలోని హెచ్ ఎల్ సి 159 అక్విడేట్ సైడ్ వాల్ ప్రధాన కాలువగట్టు కోతకు గురై ప్రమాదస్థితికి చేరినది. సోమవారం రోజున పొలాలకు వెళ్లిన రైతులు హెచ్ఎల్సీ కాలువ కోతను గుర్తించి అధికారుల సమాచారం అందించారు. ఇది తెలిసిన చెరువు సంఘం అధ్యక్షుడు డిటి రమేష్ మరియు హెచ్.ఎల్.సి అధికారి దివాకర్ మారుతి సకాలంలో వెళ్లి కోతకు గురవుతున్న కాలువకు మట్టిని సంచులలో నింపి కోతకు గురైన చోట మరమ్మత్తులను చేసి పారుతున్న నీటి కాలువను సరి చేశారు. అధికారులు చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ అప్రమత్తమై హుటాహుటిన కోతకు గురైన చోట మట్టిని వేసి మరమ్మత్తులు ప్రమాదం తప్పింది.



## 79వ స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లకు అన్ని శాఖలు సమర్ధవంతంగా పని చేయాలి...

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్ట్15 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ నందు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, కార్యక్రమం నిర్వహణ పూర్తి ఏర్పాట్ల పర్యవేక్షణ, ప్రోటోకాల్ ను అనంతపురము ఆర్డీఓ చూడాలని, తహసీల్దార్ అనంతపురం వారు సీటింగ్ ఏర్పాట్లను తదితర ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎంఅండ్హెచ్ఓ, మున్సిపల్ కమిషనర్ పెరేడ్ గ్రౌండ్ నందు పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు ఉండేలా చూడాలని, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలన్నారు.

ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్ వ్యవసాయం, ఉద్యానవన శాఖ ఏపీఎంఐపి, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, చేనేత మరియు జౌళి శాఖ, పథక సంచాలకులు డిఆర్డిఏ – వెలుగు, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ



మరియు సంక్షేమ శాఖలకు చెందిన ఒక పెద్ద స్టాల్ ఏర్పాటు చేయాలని ఇన్చార్జిగా ఎస్.డి.సి, హెచ్ఎన్ఎస్ఎస్ వారు వ్యవహరిస్తారని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రపై మున్సిపల్ మరియు పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, పథక సంచాలకులు డ్వామా, విద్యాశాఖ శకటాలను సంబంధిత శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. కమాండెంట్ ఎన్సిసి వారు ఎన్సిసి స్కౌట్ స్టూడెంట్స్ ను మొబిలైజ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను క్రోడీకరించి స్పీచ్ నోట్ తయారీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పర్యవేక్షణ సమాచార పౌర సంబంధాల చేయాలని, వివిధ శాఖలలో పనిచేసిన వారి నైపుణ్యాలను గుర్తించి జాబితాను వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు పంపించాలన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ వారు నిరంతర పవర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవ్వరికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహించాలన్నారు.

### నవ్విపోదురు గాక...

## మాకేంటి సిగ్గు...!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం అనుమతులు తీసుకునే పక్షంలో స్పష్టమైన డాక్యుమెంట్స్ సమర్పించాల్సి ఉంటుంది. ఆ విధంగా సమర్పించిన తర్వాత పాఠశాలలకు, కళాశాలలకు వేరువేరుగా అనుమతులు మంజూరు చేస్తారు. ప్రభుత్వ విద్యాసంస్థలు మినహా ప్రైవేట్ విద్యా సంస్థలకు ఈ విధమైన అనుమతులు మంజూరు చేయరు. అయినప్పటికీ.. అనంతపురం కళ్యాణ్ దుర్గం రోడ్డు లో శ్రీ గీతం జూనియర్ కళాశాల, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యాలు బరితెగించి ఒకే బోర్డు, ఎంట్రెన్స్ మెయింటైన్ చేస్తున్నాయి. ఈ విషయం జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియదా..? అంటే అంతకుమించిన దౌర్భాగ్యం ఉండదేమో..? లినవ్విపోదురు గాక మాకేంటి సిగ్గు.లి ప్రైవేట్ విద్యాసంస్థలు ఏమాత్రం జిల్లా విద్యాశాఖ అధికారులను ఖాతర్ చేయకపోయినా.. ఆర్ ఐ ఓ లేదా జిల్లా విద్యాశాఖ అధికారులలో ఏ మాత్రం చలనం లేదు. తాజాగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల శిక్షణ తరగతులను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వేదికగా నిర్వహించడం గమనార్హం కాదు కాదు గ్రహనీయం. ఈ శిక్షణ తరగతులు ముగిసే వరకు ప్రతిరోజు పెద్ద సంఖ్యలో ప్రధానోపాధ్యా యులు వస్తారు. అదేవిధంగా జిల్లా విద్యా శాఖలోని ఉన్నతాధికారులు కూడా తర్ఫీదు సమయంలో వస్తుంటారు. మరి గుమ్మడికాయ అంత అక్షరాలతో ఒకే బోర్డులో కళాశాల, పాఠశాల ఎంట్రెన్స్ ద్వారా వెళ్తున్నా.. జిల్లా విద్యాశాఖ అధికారులకు కనిపించకపోవడం.. సిగ్గుచేటు కాక ఇంకేమిటి..? ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా..?

## నేడు మండల సర్వసభ్య సమావేశం



రాయదుర్గం, మేజర్ న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 29వ తేదీ మంగళ వారం (నేడు) ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండన్న తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యే సమావేశానికి జడ్పీటీసీ తో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు తప్పకుండా ప్రగతి నివేదికలతో పాటు సమావేశానికి హాజరు కావాలని, గైర్హాజర్ అయితే, అలాంటి వారి పేర్లు జిల్లా కలెక్టర్ కు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు.

## విడపనకల్లు తహసిల్దారుగా ఎస్ రమాదేవి బాధ్యతల స్వీకరణ



విడపనకల్లు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు, ప్రజలకు అందుబాటులో ఉండి, సకాలంలో వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని విడపనకల్లు తహసిల్దార్ ఎస్. రమాదేవి అన్నారు. సోమవారం విడపనకల్లు మండల తహసీల్దారుగా ఎస్. రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, తెదేపా నాయకులు పుష్పగుచ్ఛం అందించి ఆమెకు స్వాగతం పలికారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు ఎన్నో రకాల భూ సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని కోరారు. రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా సాధ్యమైనంత త్వరలో సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని తహసిల్దార్ ఎస్ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు హనుమంతు, సినిమా రామాంజనేయులు, రంగస్వామి, నాగరాజు, ధనుంజయ, రామచంద్ర, శ్రీనివాసులు, ఉప్పర నాగరాజు, రాజేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అయినవారికి ఆకుల్లో..

▸▸ మొదటి పేజీ తరువాయి

తరచూ గొడవ పడుతూ ఉండడంతో సిఐ వంశీకృష్ణకు ఫిర్యాదు చేశారు అంగన్వాడీ టీచర్ దంపతులు. సిఐ వంశీ 13వ తేదీ వీరు కంప్లైంట్ చేస్తే వీరి కంప్లైంట్ ను తీసుకోకుండా, వీరితో గొడవపడిన వారితో కంప్లైంట్ తీసుకొని 19వ తేదీ కేసు రిజిస్టర్ చేశారు, బాధితులను స్టేషన్కు పిలిపించి ఇష్టం వచ్చినట్లు వారిపై చిందులేశారు, తమకు న్యాయం చేయాలని బాధితులు చెబితే వారిపై రివర్స్ కేసు పెట్టడంపై, వంశీకృష్ణ పై తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు బాధితులు. తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వద్దకు రాగా, జిల్లా ఎస్పీ పూర్తి స్థాయిలో విచారణ, చేస్తామని తెలియజేశారు.



## శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామికి శ్రావణమాస మొదటి సోమవారం పూజలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు శ్రావణమాసంలో మొదటి సోమవారం సందర్భంగా వేలూరు మరియప్ప వీరి ఫ్యామిలీ స్వామివారి సన్నిధిలో కుటుంబ సమేత పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వీరేష్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయానే స్వామి వారికి గంగపూజ, రుద్రాభిషేకం ఆకు పూజ తదితర పూజలు నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం శ్రీ చిక్కనేశ్వర వడియారు చెరువుకు వెళ్లి మేళ తాళాలతో గంగను తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ చిక్కనేశ్వర స్వామి ఉత్సవ మూర్తిని పల్లకిపై ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో మేళ తాళాలతో ఊరేగించారు. ఈ సందర్భంగా మాల్యం భజన బృందం వారిచే ప్రత్యేక పాటలు భజన చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారిని వేలాది మంది దర్శించుకున్నారు.

## సహకార సంఘం అభివృద్ధికి కృషి

గుత్తి, మేజర్ న్యూస్ : రైతులకు విశేష సేవలు అందిస్తు తొండపాడు సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా నియమకమైన చైర్మన్ శివశంకర్ యాదవ్ అన్నారు. తొండపాడు సింగిల్ విండో సోసైటి చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం తొండపాడు గ్రామంలోని రంగనాథుని ఆలయం ఆవరణలో నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అయన తనయడు గుత్తి పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్ హాజరైయ్యారు. గ్రామానికి విచ్చేసిన గుమ్మనూరు ఈశ్వర్ కు గ్రామం నాయకులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రంగనాధ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన చైర్ పర్సన్ గా నియమితులైన నంద్యాల శివశంకర్ యాదవ్, పర్సన్స్ గా నియమితులైన రమణ, సుంకన్నతో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా చైర్మన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తొండపాడు సింగిల్ విండో చైర్మన్ బాధ్యత అప్పగించిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా



ఎమ్మెల్యే సహకారం తొండపాడు సోసైటి అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, ప్రధాన కార్యదర్శి సాంబశివ, గ్రామ నాయకులు మద్దిలేటి, చిన్నరెడ్డి యాదవ్, గోవిందు, సర్పంచు లింగమయ్య, సిఈఓ నరశింహులు, సిబ్బంది అంజినేయులు, శ్రీనివాస యాదవ్, ఎంగిలిబండ మాబుతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో రూ.2కోట్ల బంగారం పక్కదారి

## బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టడం..

**మన బంగారం భద్రమేనా, డౌటే, పలు,అనుమానాలకు తావిస్తోంది అనంతపురంలో రాంనగర్లో ఉన్న హెచ్డిఎఫ్సి బ్యాంక్,**

**నలుగురు నిందితులు పక్కా ప్లాన్ తో రెండు కేజీల పై చిలుకు ,బంగారం పక్కదోవ,**

**డిఎస్పి శ్రీనివాసులు పూర్తిస్థాయిలో విచారణ. నలుగురిని అరెస్టు చేసి రిమాండక్‌కు తరలింపు.**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న హెచ్డిఎఫ్సి బ్యాంకులో గోల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్న సతీష్ కుమార్ తన ముగ్గురు స్నేహితులతో కలిసి పక్కా ప్లాన్ తో రెండు కేజీల బంగారాన్ని హెచ్డిఎఫ్సి బ్యాంకు నుంచి తీసుకుని కీర్తన, ప్రైవేటు బ్యాంకులో పెట్టి భారీ ఎత్తున నగదును తీసుకున్నాడు .బ్యాంకు వారు చేసిన తనిఖీల్లో ఈ విషయం బట్టబయలు ఇవ్వడంతో బ్యాంకు రీజినల్ మేనేజర్ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, వీరి నలుగురు బండారం బయటపడింది.

పూర్తిస్థాయిలో విచారణ చేసిన డిఎస్పి శ్రీనివాసులు వారి టీం నలుగురిని అదుపులోకి తీసుకొని వారు చేసిన మోసాలను బయటకు తీశారు .వారి వద్ద నుంచి నకిలీ బంగారాన్ని సుమారు 100 గ్రాములను స్వాధీనం చేసుకొని నేడు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వీరు హెచ్డిఎఫ్సి బ్యాంక్ లో కస్టమర్లు పెట్టిన సుమారు రెండు కేజీల బంగారాన్ని ప్రైవేటు బ్యాంకులకు మళ్లించినట్లు ఆ బంగారం ఒరిజినల్ డూప్లికేట అనే పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని ఆ బ్యాంకులో పెట్టిన కస్టమర్లు తమ బంగారాన్ని చెక్ చేసుకోవాలని డి.ఎస్.పి మీడియా సమావేశంలో తెలియజేశారు. అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో హెచ్డిఎఫ్సి బ్యాంకులో గోల్డ్ మేనేజర్ గా సతీష్ పని చేస్తున్నాడు కస్టమర్లు పెట్టిన బంగారాన్ని రెన్యువల్ టైం అయిపోయిందని వచ్చి రెన్యువల్ చేసుకోవాలని చెప్పి కస్టమర్లు వచ్చిన తర్వాత వారి వద్ద రేసీవ్డ్ సంతకాలు కూడా చేయించుకొని సుమారుగా రెండు కేజీల బంగారాన్ని పక్కదారి మళ్ళించాడు సతీష్ మిగిలిన ముద్దాయిల ముగ్గురు సతీష్ స్నేహితులు కావడంతో వారి సహాయంతో కీర్తన ప్రైవేట్ బ్యాంకులో బంగారాన్ని తాకట్టుపెట్టి డబ్బులు తీసుకున్నాడు ఆ డబ్బులతో జల్సాలు చేస్తూ



జులాయిగా గడిపారు. ఇలా ఎప్పటినుంచి చేస్తున్నా రా,,తెలియదు. కస్టమర్లు వచ్చినప్పుడు వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని సంతకాలు పెట్టాలని చెప్పి బ్యాంకులో పన్నులు చక్కబెడుతూ రిసీవ్డ్ కాపీలు కూడా సంతకాలు చేయించుకొని, పక్క ప్లానింగ్ తో బంగారాన్ని రిసీవ్డ్ కాపీలతో జమచేసి బంగారాన్ని విడిపించి కీర్తన ప్రైవేటు బ్యాంకులో పెట్టడం వల్ల, ఎక్కువ నగదు వస్తూ ఉండడం మీరు అవసరాలు తీరుతూ ఉండడంతో వీరు దీన్ని అలవాటుగా చేసుకున్నారు.. బ్యాంకు మేనేజర్ ఫిర్యాదుతో మీరు బండారం పెట్టబయలు ప్రతి నెల బంగారం వాటి వివరాలు వాటి తూకాలు సరిచూసే అధికారులు ఈ మోసాన్ని పసిగట్టారు ఇందులో సీల్ వేసిన కవర్లలో కూడా మంచి బంగారం తీసుకొని నకిలీ బంగారాన్ని కూడా కొన్ని కవర్లలో పెట్టారు అది గమనించిన అధికారులు సుమారు 100 గ్రాముల నకిలీ బంగారాన్ని బయటకు తీశారు. బంగారం బ్యాంకులో పెడితే తమకు భరోసా ఉంటుందని భావించిన కస్టమర్లు బ్యాంకులో ఉన్న అధికారులు ఇలా చేస్తే ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి కూలీ నాలిచేసి తమ సంపాదించుకున్న బంగారాన్ని ఇలా బ్యాంకుల్లో పెట్టి తమ అవసరాల కోసం నగదును తీసుకొని మళ్లీ వారి అవసరాలకు తెలుసుకుంటున్న ప్రస్తుత పరిస్థితులలో ఈ నలుగురు నిందితులో పెట్టిన సుమారు రెండు కేజీల పైచిలుక బంగారం అసలు బంగారం ఉందా బంగారం నకిలీ దా ,లేక బంగారాన్ని అమ్మేశారా, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇలా బ్యాంకుల్లో మోసాలు జరగడంపై కస్టమర్లు ఒకసారిగా నివ్వెర పోతున్నారు పూర్తిస్థాయిలో బ్యాంక్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం దీనికి ఏకైక మార్గంగా పోలీసులు తెలియజేస్తున్నారు. నలుగురు నిందితుల్ని అరెస్టు చేసిన నాలుగో పట్టణ పోలీసులను, డిఎస్పి శ్రీనివాసులను ఎస్పీ జగదీష్ అభినందించారు.



## పంటల బీమా సద్వినియోగం చేసుకోండి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్లో పలు రకాల పంటలు సాగుచేసిన రైతులు పంటల భీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి లక్ష్మీనరసింహులు, ఏడిఏ సత్యనారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని చిన్న ముష్టూరులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు ఖరీఫ్ పంట సాగు పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాల ఆధారంగా పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీ యంత్ర పరికరాల పథకాలపై వారికి అవగాహన కల్పించారు. ఖరీఫ్ సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఆశించిన పంటల దిగుబడి సాధ్యమవుతుందని వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటనారాయణ, గ్రామ ఉద్యాన శాఖ సహాయకులు గిరీష్ కుమార్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఘనంగా నాగుల చవితి పండుగ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో నాగుల చవితి పండగ సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే పండుగలలో నాగుల చవితి ఒకటి అని, శ్రావణమాసంలో మొదటి సోమవారం నాగుల చవితి జరుపుకుంటారని అందులో భాగంగా, బెలుగుప్ప మండలంలో ఉదయం నుండి కుటుంబ సభ్యులు తలంటు స్నానాలు చేసి సోమవారం పాములను నాగేంద్ర స్వామిగా భావించి పూజలు చేశారు. పాములు శివుడికి చాలా ప్రియమైనవని, హిందూమతంలో నాగుల పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని, పండుగ రోజు నాగులను దేవులుగా పూజిస్తామని, పాముకి పాలు సమర్పించి, మహిళలు తమ కుటుంబం రక్షించమని కోరుతూ ఉపవాసం ఉండి పూజలు చేసారు పండుగలలో నాగుల చవితి పండుగ ప్రత్యేకము అని తెలిపారు.

## బెలుగుప్పలో ఘనంగా శ్రీ మంజునాథ స్వామి ఆరాధనోత్సవం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్వస్తిశ్రీ శ్రీ విశ్వా వసు నామ సంవత్సర శ్రావణ శుద్ధ చవితి సోమవారం శ్రీ మంజునాథ స్వామి 51వ ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం శ్రీ మంజునాథ స్వామి వారికి సుప్రభాతంసేవా 9 గంటలకు మహా గణపతి పూజ శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కు ఏక వార పంచామృతాభిషేకములు, పలాభిషేకంలో మరియు రసాభిషేకంలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి గ్రామం నుండి కాక చుట్టుపక్క గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలో స్వామి వారి చిత్రపటాన్ని ఉంచి పురవీధుల గుండా మేళ తాళాలతో, డ్రమ్స్ వాయిద్యాలతో ప్రత్యేక జోకర్ల వేషధారులతో భజన బృందంచే భజన కీర్తనలు పాడుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు సర్వజన భక్తులచే, భజన బృందంచే భజన కార్యక్రమాలు నిర్వహించబడును. మంగళవారం ఉదయం 6 గంటలకు మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించబడుననీ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారికి చత్రప్రభ అలంకరణ కోసం లక్ష రూపాయలతో పంచలోహాలతో తయారు చేయడం జరిగిందని, దాతలు రిటైర్డ్ టీచర్ రామి రెడ్డి, రిటైర్డ్ టీచర్ అనంతమ్మ కుమారుడు సోమశేఖర్ భార్య ప్రియనందిని స్వామి వారికి తయారు చేయించిన పంచలోహ చత్ర ప్రభ అలంకారంకు అందించడం జరిగింది.



## భూసార పరీక్షలతోనే పంటల దిగుబడి సాధ్యం

### రైతు శిక్షణ కేంద్రం ఏడిఏ శైలకుమారి


విడపనకల్లు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాలను అనుసరించి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడి సాధ్యమవుతుందని జిల్లా రైతు శిక్షణా కేంద్రం ఏడిఏ శైల కుమారి తెలిపారు. సోమవారం మండలంలోని పాల్తూరు రైతు సేవ కేంద్రంలో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు పాటించాల్సిన చర్యలను రైతులకు వివరించారు. పరిమితికి మించి రసాయనాలు, పురుగు మందులు వినియోగించరాదని రైతుల కోసం సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కైలాస్, ఎంపీఈవో మెర్సి, గ్రామ రైతులు బాలకృష్ణ, వన్నూరు స్వామి, వడ్డే చెన్న తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కోర్సుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె అశ్రఫ్ అలీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న ముష్టూర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన కోర్సుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె అశ్రాఫ్ అలీ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో ఇన్ ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సులలో తక్షణ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. పాలీసెట్ తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన నేపథ్యంలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశాలు జరుపుతున్నట్లు చెప్పారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సంప్రదించి ప్రవేశాల కోసం దరఖాస్తులు సమర్పించాలన్నారు. కోర్సుల భర్తీకి సంబంధించిన వివరాలు ప్రదర్శించినట్లు తెలిపారు. అభ్యర్థులు పూర్తి ఫీజు రూ.4700లతో పాటు కౌన్సిలింగ్ ఫీజు రూ.1100లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.350లు చెల్లించాలని సూచించారు. తక్షణ ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించదని గుర్తు చేశారు. కియా, జాన్డీర్, హుందాయ్ స్టీల్, సుజలాన్ తదితర ప్రముఖ కంపెనీలు పాలిటెక్నిక్ ల్యాబ్ లను రూ కోట్లతో అభివృద్ధి చేసినట్లు ప్రిన్సిపల్ కె. అశ్రఫ్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ సెక్షన్ ఎన్ సులోచన పాల్గొన్నారు.




కథనం-1

# నాయకా... నర్స్ మామ్ ముక్కబుల్లా!

- ధర్మాస్పత్రిలో చుట్టపు చూపు విధులు , యూట్యూబ్ లో నిత్యం రీల్స్
- ఉన్నతాధికారులు హెచ్చరిస్తే తెరపైకి భర్త పేరు

ఓ జర్నలిస్ట్ యూనియన్‌ను అడ్డంపెట్టి భార్యాభర్తల దందా

**అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఆ ఇద్దరు భార్యాభర్తలు. ఒకరేమో జర్నలిస్టు, మరొకరేమో నర్స్. అయితే చేయాల్సిన పని మానేసి ఒక రకమైన దందాకు పాల్పడుతున్నారని తెలిసింది. అందులో భర్త ఏమో ఓ జర్నలిస్ట్ యూనియన్ కి నాయకుడిగా జర్నలిస్టులకు పెద్దగా ఉపయోగపడకపోయినా ఆ యూనియన్ మాత్రం అతనికి మాత్రమే బాగా ఉపయోగపడుతుందని తెలిసింది. బర్తే ఈ తరహాలో ఉంటే ఇక భార్య గురించి పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమె పేరుకే ధర్మాస్పత్రిలో నర్స్. అయితే విధులను మాత్రం చుట్టపు చూపుగా నిర్వహిస్తూ ఎక్కువ సమయాన్ని తన ఓ సొంత యూట్యూబ్ లో నిత్యం ప్రత్యేక రీల్స్ చేసుకుంటూ గడుపు తోందని తెలిసింది. అయితే ఈ విషయం ఉన్నతంగా ఉన్నతాధికారులకు తెలియడం, వారు సైతం ఆమె వెనకున్న ఆ భర్తను చూసి ఏమి చేయాలో అర్థం కాక ఆమె విధులకు సక్రమంగా వెళ్లకున్నప్పటికీ సహనంగా ఓర్చుకుని ఉంటున్నారని తెలిసింది. ఇంతే కాదు ఈమెకు ధర్మాస్పత్రిలో మరో ప్రత్యేకత కూడా ఉందనీ సమాచారం. నిత్యం జనంతో రద్దీగా ఉండే వార్డులు కాకుండా , కొద్దిపాటి బిజీగా ఉండే వార్డులను ఎంపిక చేసుకొని విధులకు అప్పుడప్పుడు వెళ్తుందని సమాచారం. ఈమెను చూసే మరికొందరు జర్నలిస్టుల భార్యలు సైతం సక్రమంగా విధులకు వెళ్లకుండా భర్తల జర్నలిజం వృత్తిని ప్రభుత్వ అధికారుల వద్ద వాడుకుంటున్నారని వినికిడి. సొంత మేలు కొంత మానుకొని పొరుగు వాడికి పాటుపడవోయి అన్న నానుడికి ఆ జర్నలిస్టులు ఎందుకు దూరంగా ఉండి ఆ వృత్తిని అవమానం చేస్తున్నారో వారి అంతరాత్మకే తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా పవిత్రమైన నర్సు ఉద్యోగాలను కాలక్షేపంగా చూస్తున్న ఆ ప్రభుత్వ నర్సులపై ఉన్నతంగా ఉన్నత అధికారులు నిశిత పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మోసాలకు బ్రాండ్!!

మొదటి పేజీ తరువాయి


సూర్య
26 Jul 2025 - Page 1
రాత్రిళ్ళు మంత్రపు గంట శబ్దాలు భయం భయంగా స్థానికులు
మెరవణా.. బ్రాండ్ బజావో!

అక్కా చెల్లెమ్మల పేరు మీద మోసం చేస్తూ అక్రమార్జన గావిస్తున్నాడని తెలిసింది. ఎవరైనా ఆ రాష్ట్రాలకు సంబంధించిన సేట్లు ఆయన నిర్వహించే దుకాణాల వద్దకు వచ్చి ఆయన్ను మిగిలిన డబ్బు కోసం నిలదీస్తే మాత్రం ఆత్మహత్య చేసుకుంటానన్న బెదిరింపులు కూడా చేస్తాడని తెలిసింది. ఒక్క ధర్మవరంలోనే ఓ ఐదు ఆరుసార్లు ఆత్మహత్య బెదిరింపులకు పాల్పడ్డాడని కూడా సమాచారం.ఇక్కడ మరో విషయం ఏమిటంటే తాను మోసం చేయడమే కాకుండా తనకు సంబంధించిన కొందరు బినామీలను భారీ స్థాయిలోనే దుస్తులను అరువుకు ఇప్పిస్తూ ఆ రకమైన మోసాలు కూడా పాల్పడుతున్నాడని తెలిసింది. భారీగా దుస్తులు అమ్మకంలో తనకు ఓ బ్రాండ్ ఉందని కోయంబత్తూరు, సూరజ్, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు వెళ్లి చెప్పుకుంటూ ఎందరో అమాయకులైన సేట్లను కూడా మోసగించడనీ తెలిసింది. ఈయన చేసే ఘరానా మోసాలకు ఓ పోలీసు అధికారి సహకారం ఉందని బాహటం గానే చెబుతూ అటు సేట్లకు , నగరంలోని పలువురు ప్రముఖులను, ఆఖరికి అక్కాచెల్లెమ్మ అంటూనే ఆడపడుచులను సైతం మోసం చేస్తున్నాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మోసాలు వెలుగులోకి రాకుండా ఎవరు అటువైపు దృష్టి పెట్టకుండా రాజకీయంగా కూడా ఎదగాలనే ఆశలో ఈ బ్రాండ్ ఉన్నట్టు తెలిసింది.

## ఆ అద్దె ఇంట్లో అవే క్షుద్ర పూజలు!

అమ్మవార్లను ఇంటిలో పెట్టుకుని పూజించడం తప్పు కాదు, అయితే ఏ అమ్మ వారిని ఇంట్లో పెట్టుకుని పూజించాలో అన్న కనీస జ్ఞానం కూడా లేకుండా ఈ బ్రాండ్ మెరవణ ఏకంగా స్మశాన అమ్మవారిని సైతం ఇంట్లో పెట్టుకుని మూగ జీవాలను సైతం అతి కిరాతకంగా క్రూరంగా తలలు నరుకుతూ గొంతులు కోస్తూ బలిస్తూ రక్తార్పణం చేయడం మనం గతం లోనే ఆయన సొంత యూట్యూబ్ చానల్లో ఆ వీడియోలను చూశాం. పొరపా టున ఆ దృశ్యాలను ఎవరైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారి కంటపడితే ఇక తనువు చాలించాల్సిందే అన్నది కూడా వివరించాము. అయినా అటువైపు పోలీస్ ఉన్నత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడం , ఈయన అలాగే క్షుద్ర పూజలు కొనసాగిస్తూ ఉండడం విశేషం. గతంలో ఇలాగే అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో క్షుద్ర పూజలు చేసి ఇద్దరు వ్యక్తులను నిర్దాక్షిణ్యంగా బలి ఇచ్చారు. అప్పట్లో పలు దినపత్రికలు కూడా ఆ సంఘటనను ఉనికిపడ్డ ఆత్మకూరు అన్నట్లుగా ప్రచురించాయి. ఈ క్షుద్ర పూజలు చేసే వ్యక్తి తనను తాను మరిచిపోయి ఆ స్థితిలో ఏం చేస్తాడో కూడా తెలియని పరిస్థితి, కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యులను కూడా కొన్ని చోట్ల కడ తేర్చిన సంఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా పోలీసు యంత్రాంగం ఆయన అద్దె కున్న ఇంటిని క్షుణ్ణంగా పరిశీలిస్తే అసలు విషయం అందరికీ అర్థమవుతుంది. ఆయన పూజలు చేస్తున్నాడా క్షుద్ర పూజలు చేస్తున్నాడా అన్నది అధికారులకే తెలియాల్సి ఉంది.

## రూ. లక్షల్లో జిఎస్టి, సేల్స్ టాక్స్ పన్నుకు టోకరా

బట్టల షాపులకు సంబంధించి ఓ నాలుగైదు హోల్సేల్ దుకాణాలు ఈ బ్రాండ్ మెరవణకు ఉన్నట్టు తెలిసింది. అయితే ఆ హోల్సేల్ దుస్తుల దుకాణాలకు సంబంధించి ఎలాంటి జీఎస్టీ సేల్స్ టాక్స్ పన్నును ప్రభుత్వానికి చెల్లించలేదని తెలిసింది. ఈయన నిర్వహించే దుకాణాల నుండే ప్రతి ఏటా ప్రభుత్వానికి రూ,లక్షల్లో పన్నుకు టోకరా పెడుతున్నాడనీ సమాచారం. ఆ సమాచారాన్ని కూడా మరో కథనంలో మేజర్ న్యూస్ పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

# నింబగల్లు రేణుమాకులపల్లిలో తాగునీటికి కటకట

**రెండు వారాలుగా తాగునీరు సరఫరా కాక అవస్థలు**

**పట్టించుకోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని నింబగల్లు, రేణుమాకులపల్లి గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్రమైన అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు వారాల కాలంగా తాగునీటి సరఫరా స్తంభించడంతో గ్రామాల్లో తాగునీటికి కటకట ఏర్పడిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. దీంతో కొందరు ఉన్న నీటిని సర్దుబాటు చేసుకుంటున్నారని, మరికొందరు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. కొందరు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాల్లో నింబగల్లు తుంగభద్ర ఎగువ కాలువ నుంచి నీటిని తెచ్చుకొని తమ అవసరాలు తీర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నింబగల్లు వద్ద జలాశయాల్లోకి నింపిన తుంగభద్ర జలాలను గ్రామానికి సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. అయితే గత రెండు వారాలకు పైబడి గ్రామానికి తాగునీటి సరఫరా స్తంభించిందని, దీంతో గ్రామస్తులకు తాగునీరు అందుబాటులో లేక తీవ్రమైన అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ తాగునీటి సరఫరా పథకంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారుల కనీస పర్యవేక్ష ణ లేకపోవడంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వారం రోజుల క్రితం నుంచి హెచ్ ఎల్ సి కాలువ ద్వారా తుంగభద్ర జలాల ప్రవాహం కొనసాగుతోందని, మోటార్ల నిర్వహణ, నీటి పంపింగ్ పై ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కనీస ధ్యాస ఉంచడం లేదని పలువురు గ్రామ ప్రజలు మండిపడు తున్నారు. . కళ్ళముం దే తుంగభద్ర ఎగువ కాలువ నుంచి జలాలు తరలిపోతున్నాయని, వాటిని సక్రమంగా పంపిణీ చేసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టకపోతే ఎలాగని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే గత వేసవిలో తీవ్రమైన తాగునీటి ఎద్దడిని ఎదుర్కొన్నా మని, ప్రస్తుతం తుంగభద్ర జలాలు అందుబాటు లో ఉండి తాగునీటికి నోచుకోకపోతున్నామని, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాల ద్వారా వ్యయప్రయాసాలను ఓర్చి తాగునీటిని తెచ్చుకోవడం తప్పడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామీణ తాగునీటి సరఫరా పథకంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులు దృష్టి సారించి, స్తంభించిన తాగునీటి సరఫరాను సక్రమంగా అమలు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైల్వేలో జాబ్ ఇప్పిస్తామని..

**రూ.6లక్షల టోపి.. సంవత్సరం నుంచి ఉద్యోగం రాక..**

**డబ్బులు ఇవ్వక .. డబ్బు, ఇవ్వమని అడిగితే చితకబాదిన నిందితులు**

**బాధితుడు ఫిర్యాదు.. రెండో పట్టణ పోలీసులు**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో నివాసం ఉండే చిరంజీవి(35) తన స్నేహితుడి ద్వారా పరిచయమైన సత్యనారాయణ (38)కి రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పగా ఆరు లక్షల రూపాయలు సత్యనారాయణకి ఇచ్చాడు. సంవత్సరం గడుస్తున్న సమాధానం చెప్పకపోవడంతో చిరంజీవి డబ్బులు ఇవ్వమని గట్టిగా అడగగా చిరంజీవిని అనంతపురం నగరంలోని పార్క్ వద్దకు రమ్మని చెప్పి ఇద్దరి స్నేహితులతో కలిసి చితకబాదాడు సత్యనారాయణ. చిరంజీవికి తీవ్ర గాయాలయి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

## పంటల భీమా పథకాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పంటల భీమా పథకం ప్రయోజనాలను రైతులు పొందేలా విస్తృత,అవగాహన ప్రచారం కల్పించాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పంటల భీమా పథకంపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారిణి యూ.ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా, వాతావరణ పంటల భీమా పథకాల విధివిధనాలు, ప్రయోజనాలు, పథకంలో ఎంపిక చేసిన పంటల వారిగా ఎకరాకు రైతు చెల్లించాల్సిన ప్రిమియంను ఈనెల 31 లోపు రైతులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకానికి ఫ్యూచర్ జనరల్ కంపెనీ, వాతావరణ పంటల బీమా పథకానికి అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీను అనంతపురము జిల్లాకు కేటాయించినట్లు తెలిపారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ బ్యాంకు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలకు మాత్రమే ప్రీమియంను జమ చేయాలని సూచించారు. జిల్లా స్థాయి నోడల్ అధికారి కృష్ణసాగర్ మాట్లాడుతూ రుణం తీసుకోని రైతులకు విరివిగా గ్రామస్థాయి ప్రచారం చేసి పంటల భీమా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వాతావరణ పంటల భీమా పథకంకు 1,47,122 హెక్టార్లకు గాను 1,59,100 మంది రైతులు, దిగుబడి ఆధారిత భీమాను 8662.12 హెక్టార్లకు గాను 10,194 మంది రైతులు పంటల నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి ,డిపివో, సివో, సమాచార అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సెలింగ్‌తో ఎయిడ్స్ నియంత్రణ : డాక్టర్ ఈబిదేవి



అనంతపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలో మారుమూల ప్రాంతాలు మరియు హెచ్ఐవి ప్రభావిత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరీక్షలు నిర్వహించేందుకు ఉద్దేశించిన సంచార ఐసిటిసి వాహనాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ ఈ వాహనాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు హెచ్.ఐ.వి., సిఫిలిస్, హెపటైటిస్ బి, సి పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, గిరిజా మనోహర్, నాగన్న, డెమో త్యాగరాజు, నాగరాజు, డిప్యూటీ గంగాధర్, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, సూపర్వైజర్ రమణ, మురళి, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, మొబైల్ ఐసిటిసి సిబ్బంది నరేంద్ర, రాజగోపాల్, విశ్వనాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వి కళాశాలలో ముగిసిన ఇన్ఫోసిస్ కంపెనీ శిక్షణా కార్యక్రమం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరం లోని స్థానిక యస్వీ డిగ్రీ ,పిజి కళాశాలలో ఇన్ఫో సిస్ కంపెనీ స్పాన్సర్ చేసే పదహైదు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ కంపెనీ అఫర్ చేసిన ప్రీమియర్ బ్యాంకర్ కోర్స్ గురించి ట్రైనర్ యం.శ్రీకాంత్ విద్యార్థు లకు విపులంగా వివరించారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ అవకాశాలు దొరికినప్పుడే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థు లు కొత్త నైపుణ్యాలను కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకె ళ్లాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనాథ్, ప్లేసెమెంట్ అధికారి యస్ .సాయిరామ్ ,ఐసీటీ అకాడమీ ప్రతినిధులు ప్రశాంత్, ప్రవీణ్ కుమార్ మెంటార్స్ నాగలక్ష్మి,లక్ష్మీరంగమ్మ ,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలి..

### - ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జూన్ నెల 15వ తేది నాటికే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ముగిసినా.. జూలై 28వ తారీకు వచ్చినా ఇంతవరకు పొజిషన్ ఐడీలు క్రియేట్ కానందున రాష్ట్రంలో దాదాపు 60 వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించుటకు అవసరమైన పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి జూన్, జులై నెల వేతనాలు ఆగస్టు ఒకటవ తారీఖున చెల్లించాలని రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలానే పి 4 బాధ్యతలను ఉపాధ్యాయులకు తప్పించి ఉపాధ్యాయులను కేవలం బోధనకే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పన్నెండవ పిఆర్సీని వెంటనే నియమించాలని, ఒకవేళ పిఆర్సి కమిషన్ ఆలస్యమైతే 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు దసరా పండుగకు ఇవ్వాలని, ఉపాధ్యాయ, ఉద్యోగులకు 11వ పిఆర్సి బకాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సినిమా స్టైల్‌లో స్టేట్ బ్యాంకులో భారీ చోరీ

## - గ్యాస్ కట్టర్‌తో స్ట్రాంగ్ రూమ్, సేఫ్టీ లాకర్లను తెరిచిన దొంగలు



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలోని స్టేట్ బ్యాంక్ లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బ్యాంకులో భారీ చోరీ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సోమవారం బ్యాంకు సిబ్బంది తలుపులు తీసి చూడగా ఒక విధమైన కాలిపోయిన వాసన రావడంతో బ్యాంకు వెనుక వైపు ఉన్న కిటికీలకు ఐరన్ రాడ్లను కట్టర్ తో తొలగించి లోపల చోరీ కి పాల్పడినట్లు బ్యాంక్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సమాచారం అందుకున్న డి.ఎస్.పి మహేష్, సీఐ అబ్దుల్ కరీం సిబ్బంది బ్యాంకు వద్దకు చేరుకున్నారు. పరిశీలన చేసిన వెంటనే సిసి ఫుటేజ్ ల ఆధారంగా క్లూస్ టీం బ్యాంకులో అణువణువు పరిశీలన చేసి, వేలిముద్రలను సేకరించారు. అయితే బ్యాంకులో ఎంత మొత్తంలో నగదు బంగారం పోయిందనే విషయాన్ని ఎస్బిఐ అధికారులు పోలీసులు గోప్యంగా ఉంచారు. ఉదయం నుంచి ఖాతాదారులను ఇతర వ్యక్తులను పోలీసులు బ్యాంకు లోపలికి అనుమతించలేదు. దీంతో లోపల ఏం జరుగుతుందో తెలియక గందరగోళం నెలకొంది. దుండగులు సినిమా స్టైల్ లో బ్యాంకు లోపలికి ప్రవేశించారు. హిందూపురం- బెంగళూరు జాతీయ రహదారి పక్కన, పారిశ్రామిక వాడలో నిత్యం కార్మికులు సంజరిచే ప్రాంతం. ఈ బ్యాంకులో దుండగులు పక్కా ప్లాన్ తోనే చోరీ చేశానని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. బ్యాంకు వెనక ఉన్న పెద్ద కిటికీ గ్రిల్స్ ను గ్యాస్ కట్టర్ సాయంతో చాకచక్యంగా తీసి లోపలికి ప్రవేశించారు. లోపలికి వెళ్లిన తర్వాత బ్యాంకుల్లో ఉన్న సీసీ కెమెరాల వైర్లను వారు కనబడకుండా కట్ చేశారు. స్ట్రాంగ్ రూమ్ లోకి చొరబడి లాకర్లను గ్యాస్ కట్టర్ తో తొలగించి అందులో ఉన్న నగదు తో పాటు ఖాతాదారులు రుణం కోసం కుదువ పెట్టిన బంగారం పాకెట్లను దోచుకెళ్లినట్లు సమాచారం. ఎన్ని లాకర్లు ఓపెన్ చేశారు, నగదు ఎంత పోయింది, బంగారం ఎంత ఎత్తుకెళ్లారు అన్న వివరాలను అధికారులు వెల్లడించలేదు. దీంతో బ్యాంకులో తాకట్టు పెట్టిన ఖాతాదారులు భయందోళనకు గురవుతున్నారు. అయితే ఈ సంఘటనపై డి.ఎస్.పి మహేష్ మాట్లాడుతూ, బ్యాంకులో చోరీ జరిగిన సమాచారం అందిన వెంటనే తమ సిబ్బందితో పాటు బ్యాంకు వద్దకు చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. పారిశ్రామిక కావడంతో ఇక్కడ వివిధ పరిశ్రమల్లో పలు ప్రాంతాలకు చెందిన కార్మికులు పనిచేస్తుంటారు. బ్యాంక్ ప్రధాన రహదారికి కొంచెం అడ్డుగా ఉండడంతో దొంగలు చాలా సులువుగా బ్యాంకు లోకి చొరబడ్డారు. ఈ చోరీ లో దాదాపు రూ 30 నుంచి 40 లక్షలు నిలువ ఉన్నట్లు సమాచారం. బంగారం ఎంత దోచుకెళ్లారు అన్న వివరాలు వెల్లడించడానికి ఆలస్యం అవుతుందని బ్యాంక్ మేనేజర్ చెప్పారని వివరించారు. క్లూస్ టీం ఇచ్చిన నివేదిక ప్రకారం దొంగలు పట్టుబడే అవకాశం ఉందని అన్నారు. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి దొంగలను త్వరలో పట్టుకుంటామన్నారు. అయితే గతంలోనే బ్యాంకులు పరిశీలించి, బ్యాంక్ అధికారులకు భద్రతా విషయంలో పలు సూచనలు చేశామని అన్నారు. బ్యాంకు ఖాతాదారు తమ లాకర్ లో ఉన్న వస్తువులు భద్రంగా ఉన్నాయో లేవో అనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియక భయాందోళనకు గురవుతున్నారు.

## ఘనంగా వసుంధర దేవి జన్మదిన వేడుకలు




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో ఎమ్మె ల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి జన్మది న వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు, టిఎన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షుడు యుగంధర్ (చింటూ) భార్గవ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమర్, అశోక్, సురేష్, వలి, ఆది పాల్గొన్నారు

## శ్రీ ఎల్లమ్మ దేవి తొమ్మిదవ వార్షికోత్సవానికి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మకు ఆహ్వానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ సమన్వ యకర్త టియన్ దీపిక మ్మను వారి నివా హంలో మర్యాదపూర్వకంగా కలిసి నింకంపల్లి రోడ్డులో జరగనున్న శ్రీ యల్లమ్మ దేవి 9వ వార్షికోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ అధ్యక్షులు పిటి రమేష్, ఉపాధక్షులు కెయన్ నాగరాజు, కోశాధికారి యల్లప్ప వైసీపీ నాయకులుకె బి శంకరయ్య, శ్రీరాములు, వెంకటేష్, కెఆర్ హనుమంతరాయప్ప, మొలోజ్ శ్రీని వాసులు, నాగభూషణం, వెంకటేష్, జంగం చందు పాల్గొన్నారు.

# ఆదాయం వచ్చే అర్జీలకే ప్రాధాన్యత

## - సామాన్య ప్రజల అర్జీల పరిష్కారంలో మాత్రం కాలయాపన




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలోని కొందరు గ్రామీణ విఆర్వోలు ఆదాయం వచ్చే అర్జీలు, పనులపై దృష్టి పెడుతూ.. సామాన్య ప్రజలు, రైతులు తమ సమస్య లపై ఇచ్చే అర్జీల పరిష్కారంలో కాలయాపన చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరానికి సమీపంలో ఉన్న అనంతపురము రూరల్ మండలంలో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములున్న ఉన్న రైతులు ఆన్‌లైన్ సమస్యలు, తల్లితండ్రుల పేర్లు మీద ఉన్న భూములను వారి కుమారుల పేర్ల మీద బదలాయింపులు, భూములు కొనుగోలు చేసిన వ్యక్తులకు కొత్త పాసుపుస్తకాలు మంజూరు చేయాలన్న విఆర్వోలే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసి తహశీల్దార్లకే పంపించాల్సి ఉంటుంది. అయితే క్షేత్రస్థాయిలో డబ్బులు ఇవ్వలేని పేద రైతులకు ఆర్జీలను విఆర్వోలు నిబంధనలు, సాకులు చెబుతూ డబ్బు ఇచ్చే రైతులు, పలుకుబడి ఉన్న వ్యక్తులకు భూముల సమస్యల పనులు మాత్రమే త్వరితగతిన దగ్గరుండి చేయిస్తున్నారు. చివరకు క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు తదితర సర్టిఫికెట్ల సంతకాల కోసం అర్జీదారులు సచివాలయంకు వెళ్లితే... తహశీల్దార్ కార్యాలయానికి వచ్చామని... తహశీల్దార్ ఆఫీసుకు వస్తే .... సచివాలయానికి వచ్చామని.. చెబుతూ ఇలా పేద, సామన్య ప్రజలకు అందించే సేవల్లో ఆలసత్వం వహిస్తున్నారు. ఇలా విఆర్వోలు తమ పరిధిలో వచ్చే అన్ని వినతులు, అర్జీలు, భూముల సమస్యలు, సర్టిఫికెట్ల జారీలోనూ సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురిచేయకుండా.. వారు ఇచ్చే అర్జీలను.. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశిలివ్వాలని మండల అధికారులను అర్జీదారులు కోరుతున్నారు.

# కొత్త పింఛన్లు త్వరలో వస్తాయి ఆందోళన వద్దు

**- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**
**- 4వార్డులలో గ్రీవెన్స్.. పెద్ద ఎత్తున వచ్చిన అర్జీలు**



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్**: కొత్త పింఛన్లు రేషన్ కార్డులు త్వరలోనే వస్తాయని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదేవిధంగా ప్రజలు తమ వద్దకు వచ్చి చెప్పిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో మూడవ రోజు సోమవారం మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. 37, 38, 39, 40 వ వార్డులలో గ్రీవెన్స్ నిర్వహించారు. 39వ వార్డు మినహా మిగిలిన మూడు చోట్ల పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులు తమ సమస్య చెప్పుకునేందుకు రాగా.. శ్రీరామ్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని.. అందులో సాధ్యమైనవి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని.. అయితే ఇందులో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు కూడా ఉన్నాయమన్నారు. వీటిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని వాటికి పరిష్కారం చూపుతున్నామన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని చాలా మంది అడుగుతున్నారని.. ఇప్పటికే వీటికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తైందన్నారు. త్వరలోనే వారికి పింఛన్లు, రేషన్ కార్డులు వస్తాయన్నారు. వీటికి అనుబంధంగా ఉన్న పథకాలు కూడా వస్తాయన్నారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తాయని, ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పరిచే సుధాకర్, కొత్తపేట ఆది, అశోక్, అత్తర్ రహీం భాష, శీలా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పది రూపాయల వడ్డీ వ్యాపారస్తుల అలజడి

**-అమాయక పేద ప్రజలు దాడికి గురి అవుతున్న వైనం**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణము, గ్రామీణ ప్రాంతాలలో పది రూపాయల వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు నానాటికి అధికమవుతున్నాయి. వారిని నియంత్రించేందుకు పోలీస్ శాఖ ఎంత ప్రయత్నించినా కూడా విఫలమవుతుంది. పలుసార్లు పట్టణంలోని పలు స్టేషన్లలో ఫిర్యాదులు అందడం, వీటిపై పోలీసులు సీరియస్ గా తీసుకొని హెచ్చరికలు జారీ చేసినా కూడా వడ్డీ వ్యాపారుల ఆగడాలు ఆగలేదని బాధితులు వాపోతున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల రెండు రోజుల కిందట జరిగిన వడ్డీ చెల్లించలేదని చేనేత కుటుంబములపై దాడి చేసిన వైరల్ వీడియోలు సామాజిక మధ్యంలో చోటుచేసుకున్నాయి. దీంతో రాజకీయ పార్టీ ప్రతినిధులు, పోలీసులు సీరియస్ గా తీసుకోవడం జరిగింది. పట్టణంలోని పట్టు వ్యాపారి రమణ కుటుంబం పై దాదాపు 6 మంది అర్ధరాత్రి సమయంలో దాడి చేయడం రాజా అనే వడ్డీ వ్యాపార వద్ద ఆరు లక్షలు వారానికి రూ.10ల వడ్డీ చొప్పున రమణ అప్పు తీసుకున్నాడు. అధిక వడ్డీ చెల్లించినా కూడా, ఇక నేను చెల్లించలేను అని రమణ రాజాకు చెప్పడంతో, రాజా తన అనుచరులతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారు. రాజా అనుచరులు రమణ ఇంట్లోకి ప్రవేశించి భార్య భారతి పై, అడ్డుకోవడానికి వెళ్లిన బాలునిపై కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. తదుపరి బాధితులు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా టూ టౌన్ సీఐ కొంతమందిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

# అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు

**ధర్మవరం సంఘటనపై జిల్లా ఎస్పీ సీరియస్**
**దాడికి పాల్పడిన వడ్డీ వ్యాపారస్తుల పై కేసులు నమోదు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సామాన్య ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని అనధికారకంగా వడ్డీ వ్యాపారాలను నడుపుతూ అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఆదివారం వడ్డీ వ్యాపారస్తులు, భారతి, రమణ అనే వ్యక్తి ఇంట్లో కి చొరబడి వారి కుటుంబంపై దాడి చేసిన సంఘటనను సీరియస్ గా తీసుకోవడం జరిగిందన్నారు. దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అంతేగాక వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. ధర్మవరం పట్టణంలో అనధికారకంగా వడ్డీ వ్యాపారాలు నడుపుతూ వడ్డీ వ్యాపారం ముసుగులో ప్రజలను దోపిడీ చేస్తున్నారని అటువంటి వారిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్తుల నుండి ఎవరైనా ఇబ్బందులు పడుతున్న బాధితులు ఉంటే ముందుకు రావాలని ఎస్పీ తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సంతృప్తి -ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని తన స్వగృహంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్ల వైకాపా పాలన అరాచకాలపై విసిగి వేసారిన ప్రజలు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి ఊహించని విజయాన్ని అందించారన్నారు. వారి ఆశలను, ఆశయాలను వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది పాలనలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. తల్లికివందనం పథకం ప్రతి ఇంటి లోగిళ్లలో సంతోషాలను నింపిందన్నారు. అలాగే 1వ తేదీన టంఛన్ గా ఇచ్చే పింఛన్లు వృద్ధుల కళ్లల్లో వెలుగులు నింపిందన్నారు. వికలాంగులకు 6 వేలు, డయాలసిస్ పేషెంట్లకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15వేలు పింఛన్ ఇవ్వడమే ఈ సంతృప్తికి కారణమన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో మొత్తం 83,547 నివాస గృహాలు ఉండగా అందులో 70,881 ఇళ్లకు స్వయంగా మేము వెళ్లామన్నారు. ఇప్పటికే 85 శాతం ఇళ్లకు వెళ్లగా ప్రజలందరూ ఆనందం తో స్వాగతం పలికారని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. సాధారణంగా అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే అధికారగణం వెంట పెట్టుకుని నిర్వహించేవారన్నారు. కాని మేము కేవలం పార్టీ నాయకులతో వెళ్లి కార్యక్రమాలు నిర్వహిస్తే ఎక్కడా కూడా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేయలేదన్నారు. ఇప్పటికే ఏడాదికి 3 ఉచితంగా గ్యాస్ సిలెండెర్లు ఇచ్చామన్నారు. అంతే కాకుండా ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో పట్టాలు తప్పిన అభివృద్ధిని గాడిన పెట్టామన్నారు. ఐదేళ్ల లో విధ్వంసాన్ని చవి చూసిన ప్రజలు ఇప్పుడు మళ్లీ అభివృద్ధి జాడల్ని చూస్తున్నారని తెలిపారు. రూ.35 కోట్లతో హెచ్చెల్సీ కాలవ మరమ్మత్తులు, వంతెనల నిర్మాణం చేపట్టామని, అలాగే కణేకల్లులో రూ.56 కోట్లతో నిర్మిస్తున్న వంతెన, గోనబావి దగ్గర బాలికల హాస్టల్ భవన నిర్మాణం పూర్తి చేయడానికి అనుమతులు పొందామన్నారు. పల్లె పండుగ ద్వారా అందిన నిధులతో పల్లెల్లో సీసీ రోడ్లు, గోకులం షెడ్లు తదితర పథకాలు ద్వారా అభివృద్ధి, సంక్షేమాన్ని చూపెడుతూ ముందుకెళుతున్నామన్నారు. ప్రభుత్వాన్ని ఇంతగా ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అంగవైకల్యం ఉన్నా అతనిలో దాతృత్వం

**–రూ.20వేల మైక్ సెట్ పాఠశాలకు అందించి, ఆదర్శంగా నిలచిన వికలాంగుడు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పుట్టుకతోనే రెండు కాళ్లు లేక అంగవైకల్యంతో ఉండగా అతనిలో మాత్రం దాతృత్వం దాగి ఉంది. తన పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహాయంగా మైక్ సెట్ ను విరాళంగా అందించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు శివయ్య. గోరంట్ల మండలంలోని పాలసముద్రం ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల తల్లి దండ్రుల నుండి చాకల ముద్దు శివప్ప రూ.20,000లు విలువచేసే మైక్ సెట్ ను అందించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పటేల్ సురేశ్, స్థానిక నాయకులు మనోహర్, మూర్తి మరియు ఉపాధ్యాయులు జయచంద్ర నాయక్, సంప్రీతి బాయి, సునంద, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగ విద్యార్థికి వీల్ చైర్ వితరణ




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పుట్టుకతోనే పోలియో వ్యాధితో వికలత్వంతో బాధపడుతూ నడవలేని పరిస్థితిలో పాఠశాలకు తల్లిదండ్రుల సహాయంతో వస్తున్న తరుణంలో తన స్నేహితుడి ద్వారా విషయం తెలుసుకున్న పూర్వపు విద్యార్థి గోరంట్లకు చెందిన హైదరాబాద్ లో స్థిరపడిన పూసల వెంకటరమణ వెంటనే వీల్ చైర్ ను గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థి నాగార్జునకు అందజేయాలని పంపించారు. దీంతో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ ప్రసాద్ పాఠశాల సిబ్బంది సమక్షంలో విద్యార్థి నాగార్జున తల్లి దండ్రులు శాంతమ్మ నరసింహులుకు అందజేశారు. దీంతో వీల్ చైర్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్న పూర్వపు విద్యార్థి పూసల వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో తండ్రి కీ.శే.యస్ రామచంద్రారెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి జ్ఞాపకార్థంగా గోరంట్ల మండలం లోని ప్రధాన కూడళ్లు, బస్సు స్టాపులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ నిమ్మల శ్రీధర్, ప్రకాష్, మాజీ సర్పంచ్ రవినాయక్, శ్రీనివాసులు, కురబ మహేంద్ర, ధను, విక్రమ్ గౌడ్, గంగం పల్లి సుబహన్, రోహిత్, కలీమ్ ఖాన్, కమలాకర్, మహేష్ యాదవ్, రవి, హరి, గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం పట్ల మంత్రి సవితమ్మకు ప్రయాణికులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**-ఎంపీడీవో విజయలక్ష్మి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** జీవకోటి మునగడకు వృక్షాలే మూలమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు . సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ మల్లికార్జున, సర్పంచ్ సాకే తిరుపాల్ హాజరయ్యారు ముందుగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు . అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను దత్తత తీసుకొని వాటిని సంరక్షిస్తూ రోజు నీరు పోయాలని విద్యార్థులకు సూచించారు . అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతోపాటు భోజనం చేశారు విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని అందించి పౌష్టికాహారాన్ని అందించాలని ఉపాధ్యాయులకు నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్ , ఎంఈఓ 2 కుళ్లాయప్ప ,చైర్మన్ శిరీష , ఉపాధ్యాయులు సంజమ్మ, నందిని, సరస్వతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన లేపాక్షి వైసిపి నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి వైసిపి నాయకులు సోమవారం తిరుపతి లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. లేపాక్షి మండలం వైఎస్ ఆర్సిపి నాయకులు వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కన్వీనర్ సయ్యద్ నిసార్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చరణ్ రెడ్డి , లైఫ్ వరల్డ్ చారి టబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్, ఇతర వైసిపి నాయకులు ఉన్నారు.

## దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేని వ్యక్తి రాహుల్ గాంధీ

### – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బరాయుడు



మడకశిర మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి శరవేగంగా జరుగుతుంటే దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బారాయుడు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాహుల్ గాంధీ దేశ అభివృద్ధి ని సహించలేదని రెండు దేశాల పౌరసత్వ ఉన్న వ్యక్తి రాహుల్ గాంధీ అని, భారత రాజ్యాంగం ప్రకారం రాహుల్ గాంధీ విదేశీ పౌరుడేనని ఆయన తెలిపారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వంలో అభివృద్ధిలో వెనుకబడిన మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. దేశ భద్రత, న్యాయ స్థానాల రక్షణ కోసం రాహుల్ గాంధీ భారత దేశ పౌరసత్వం రద్దు చేసి, దేశం నుండి ఆయనను బయటకు పంపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బరాయుడు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి జన్మదిన వేడుకలు



లేపాక్షి , మేజర్ న్యూస్ : హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి జన్మదిన వేడు కలను సోమవారం మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బీసీ బాలికల వస తిగృహం నందు ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా మండల కన్వీనర్ విద్యార్థుల సమక్షంలో కేక ని కట్ చేసి విద్యార్థినులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగానే వసతి గృహంలో ఉన్న విద్యార్థినులకు పెన్నులు, నోట్ బుక్స్, అట్టలు, ఇతర సామా గ్రిని ఆయన పంపిణీ చేశారు. కన్వీనర్ అభిలాష్ మాట్లాడు తూ ఎమ్మెల్యే బాల కృష్ణ సతీమణి వసుంధర దేవి నియో జకవర్గం అభివృద్ధి కోసం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలో వసుంధర దేవి పర్యటిస్తూ నేరుగా ప్రజల సమస్యలను సైతం తెలుసుకొంటూ ఎమ్మెల్యే బాలకృష్ణ ద్వారా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్న ట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## భూసార పరీక్షలు చేయు విధానంపై శిక్షణా కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ మేజర్ : మండలంలోని కొండక మర్ల రైతు సేవా కేంద్రం నందు సోమవారం రైతుల ట్రైనింగ్ ను కార్యక్ర మాన్ని నిర్వ హించారు. కార్యక్ర మంలో డిఆర్ సి వ్యవసాయ అధికారి చైతన్య ఖరీఫ్ సీజన్ లో వేయవలేసిన పంటల గురించి, వాటి యొక్క యాజ మాన్య పద్ధతుల గురించి,భూసార పరీక్షలు చేసుకోవడం వలన కలిగే ప్రయో జనాలు భూసార పరీక్షలు ఎలా చేయా లి అని రైతులకు వివరించారు. ఈ కార్య క్రమం వ్యవసాయ శాఖ అధికారులు రాఘవేంద్ర, ఆంజనేయులు నాయక్, రైతులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి రథం (తేరు) ఏర్పాటు కోసం విరాళం

అమడగూరు , మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి రథం ( తే రు) ఏర్పాటు కోసం మండల పరిధిలోని చీకిరేవులపల్లి పం చాయతీ గంగిరెడ్డి పల్లి గ్రామస్తులైన దేగాని నారా యణరెడ్డి (కీర్తిశేషులు) ఆయన కుమారులు దేగాని మారపరెడ్డి, దేగాని శేఖర్ రెడ్డి , దేగాని జయరామిరెడ్డిలు సోమవారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ సభ్యులకు రూ2.25 లక్షల చెక్కును అంద జేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి రథం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషక రమని, రథం ఏర్పాటుకు మా వంతు సహాయ సహకారాలు అందించామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడు తూ శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి రథం (తేరు) ఏర్పాటు కోసం విరా ళం అందించిన నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# సాగునీటి సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం

### – హాజరైన ఉమ్మడి అనంతపురం జిల్లా జలసాధన సమితి అధ్యక్షులు రామ్‌కుమార్

మడకశిర మేజర్ న్యూస్: గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని నింపాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జలసాధన సమితి అధ్యక్షులు రామ్ కుమార్ తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనం వద్ద సోమవారం జలసాధన సమితి సత్యసాయి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా జలసాధన సమితి అధ్యక్షులు రామ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధులు మారిన మడకశిర నియోజకవర్గం లోని హంద్రీనీవా పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. నియోజకవర్గం లోని మడకశిర బ్రాంచ్ కెనాల్ నందు కంపచెట్లను తొలగించి, గండ్లను పూడ్చి త్వరితగతిన అన్ని చెరువులకు నీళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి అదేవిధంగా అమరాపురం, అగలి కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు., మడకశిర బ్రాంచ్ కెనాల్, బైపాస్ కెనాల్ కాలువ పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు ,మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యం 1500 క్యూసెక్కులకు పెంచాలని అదేవిధంగా నియోజకవర్గంలోని 265 చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని నింపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జల సాధన సమితి కార్యదర్శి సోంకుమార్, రామ్ కుమార్, గంగిరెడ్డి, ఆనంద రంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉమేష్ నాయక్, వసీం, క్రిష్టప్ప, పురుషోత్తం రామకృష్ణ, వెంకటరామిరెడ్డి, సిద్ధారెడ్డి, రామాంజనేయులు సిఐటియు రవికుమార్, యోగానంద జలసాధన సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎంజీఎం క్రీడామైదానంలో ముగిసిన క్రికెట్ టోర్నీ..

### – విజేత ఎంఐఎం లెవెల్స్ జట్టు




హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణం ఎంజిఎం క్రీడా మైదానంలో ఎం.హెచ్ జబిఉల్లా ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి 4 రోజుల పాటు జరిగిన పోటీలలో మొత్తము 13 జట్లు పాల్గొన్నాయి. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం జట్టు విజయం సాధించినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి. అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ టీమ్ 8 ఓవర్లతో 103/3 పరుగులు, మక్కా హంటర్స్ టీమ్ 57/7 పరుగులు తీసినారు. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్ విన్నర్ గా నిలిచారు. గెలిచిన విన్నర్ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్ కు రూ.20000 లు నగదు బహుమతి, రన్నర్ గా మక్కా హంటర్స్ రహమత్ పురం టీమ్ కు రూ.10000 లు నగదు బహుమతి ట్రోఫీలను అందజేసారు. క్రికెట్ ఆడటంలో గెలుపు ఓటమీ లు సాధారణమైన విషయమని, క్రికెట్ గేమ్ క్రీడా స్ఫూర్తి తో ఆడాలని ఇరువురి జట్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, ఆన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం వికసించిన బ్రహ్మ కమలం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో సోమవారం దైవ పుష్పం బ్రహ్మ కమలం వికసించింది. హిందూపురం రైల్వే స్టేషన్కు సమీపంలోని మటన్ బాలు నాయక్ ఇంట 10 బ్రహ్మ కమలాలు వికసించాయి. శ్రావణమాసంలో ప్రతి ఏటా బ్రహ్మ కమలాలు వికసిస్తున్నట్లు బాలు నాయక్, లీలాబాయి దంపతులు పేర్కొన్నారు. ఈ అద్భుతాన్ని తిలకించడానికి స్థానికులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రావణ సోమవారం ఒకే మొక్కకు పది బ్రహ్మ కమలాలు వికసించడం చాలా అద్భుతంగా ఉందని, శ్రావణమాసంలో అమ్మ వారికి ఎంతో ఇష్టమైన బ్రహ్మ కమలా లను పూజకు వినియోగిస్తే ఆ ఇంట ఎంతో శుభం కలుగుతుందని స్థానికులు పేర్కొన్నారు.

## ఐమాక్స్ టవర్స్ ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమిపూజ



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో, జ్యోతిరావు పూలే కూడలి విద్యుత్ ఐమాక్స్ టవర్స్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కందికుంట వెంక ట ప్రసాద్ సోమవారం భూమిపూజ నిర్వ హించా రు. ఎమ్మెల్యే మాట్లాడు తూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణంలో విద్యుత్ అంత రాయం ఏర్పడకుండా టవర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యుత్ ఏర్పాటు కోసం రూ. ఐదు కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.ా నిరంతరం విద్యుత్ ప్రచారం అయ్యేలా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆర్డీవో ఎన్విఎస్ శర్మ, డీఎస్పీ శివ నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, మున్సి పల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్ లు రాజశేఖర్ చారి, సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలో 3 రోజుల కేంద్ర బృందం పర్య టనలో భాగంగా ఆదివారం కటారుపల్లి గ్రామపంచాయతీలో పర్యటన అనంతరం, సోమవారం చామాల గొంది గ్రామ పంచాయతీ పర్య టనలో భాగంగా బయారెడ్డిపల్లిలో సర్పంచ్ శివప్ప నాయుడు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పర్యటనలో భాగంగా కేంద్ర బృందం సభ్య లు ఫించన్ దారులు, డ్వాక్రా మహిళలతో, హౌసింగ్ లబ్ధిదారు లతో, ఉపాధి హామీ పథకం వేతనదారు లతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, రికార్డు లు పరిశీలించారు. అనంతరం హౌసింగ్, పంచాయతీరాజ్ రోడ్డు, ఉపాధి హామీ పథకంలో అమలు పరచినవి వివిధ రకా ల పనులు ఫారం పాండ్లు, క్యాటిల్ షెడ్, హార్టికల్చర్, చెరువులో పూడిక తీత వంటి వాటిని స్వయంగా తనిఖీ చేసి, రికార్డుల ప్రకారం కొలతలను, పనుల నాణ్యతను కూడా పరిశీలించారు.. అనంతరం వాటర్ షెడ్ పనులను పరిశీ లించుటకు కేంద్ర బృందం వెళ్లారు. కేంద్ర బృందం వెంట జిల్లా డ్వామా పీడీ విజయ ప్రసాద్, కదిరి క్లస్టర్ ఎపిడి రమేష్ బాబు, ఎంపిడిఓ వెంకటరా మిరెడ్డి, సర్పం చ్ శివప్ప నాయుడు , మండల ఉపాధి హామీ పథకం ఏపీవోలు చంద్రశేఖర్, మంజు నాథ్ ఈసీలు ఆనంద్, సుబ్బారెడ్డి ,ఎపియం సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ రఫిక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్య దర్శి, తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు తప్పక వసతి గృహాలను సందర్శించాలి..

**– జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..**



పుట్టపర్తి, మేజర్ న్యూస్: తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్ని చేపల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డీఏ పిడి నరసయ్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంకులను తనిఖీ చేసి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు తరచూ క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో శుభ్రత లేకపోయినా, కలుషిత తాగునీరు సరఫరా అయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు తప్పక వసతి గృహాలు సందర్శించి వసతి గృహాలలో నీటి వసతి, ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్, వాష్ రూమ్స్, పైప్ లైన్స్ , కిచెన్ తనిఖీ చేసి సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది

**– మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేసిందని రీ కాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో భాగంగాతాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు చంద్రబాబు మాటలు విని మోసపోయామని ప్రజలు చెపుతుండటమే నిదర్శనమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.నగరంలోని 38,39వ డివిజన్ ల పరిధిలో నిర్వహిస్తున్న రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం,గత వైసీపీ ప్రభుత్వంలో అమలు అయిన సంక్షేమ పథకాలను రద్దు చేయడం వల్ల ఆయా కుటుంబాలు ఎంత నష్టపోయింది క్యూ ఆర్ కోడ్ ద్వారా వివరించారు. అనంతరం మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తామని హామీ ఇస్తే ఓట్లు వెస్వామని రెట్టింపు ఇవ్వకపోగా ఉన్న పథకాలే రద్దు చేశారని ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.గతంలో వైసీపీ పాలనలో సంక్షేమ క్యాలెండర్ ఇచ్చి వాటి మేరకు ప్రతి నెలా ఏదో ఒక పథకం అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు.నేడు పింఛన్లు,అరకొరగా తల్లికి వందనం ఇచ్చినా సుపరిపాలన అంటూ ప్రజల వద్దకు వెళ్తూ అసత్య ప్రచారాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు.వైసీపీ హయాంలో 38వ డివిజన్ పరిధిలో రూ.2.5 కోట్లు,39వ డివిజన్ పరిధిలో రూ.3కోట్లతో ప్రధాన రహదారి తోపాటు అంతర్గత రోడ్లు,డ్రైనేజీల అభిరుద్ధి చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,మైనార్టీ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ ఖాజా, వైసీపీ నాయకులు ఏ1రఫీ, నాగరాజు, రియాజ్, పద్మావతి, నందిని, హిదయ తుల్లా, సురేష్, పెద్దన్న, కాకర్ల శీనా, నాగార్జున, హరి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటీషన్లకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపండి

**– జిల్లా ఎస్పీ .జగదీష్**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 87 పిటీషన్లు జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో "“ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తమకు జరిగిన అన్యాయానికి న్యాయం కోసం సామాన్య ప్రజలు పోలీసు వారిని ఆశ్రయిస్తారని... సమస్యలను సానుకూలంగా విని, చట్ట పరిధిలో విచారణ జరిపి, పూర్తిస్థాయి పరిష్కారం జరిగేలా చూడాలని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని సూచించిన జిల్లా ఎస్పీ. కార్యక్రమంలో మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ భాష, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 7 నుంచి బైపాస్ రోడ్డు అందుబాటులోకి..

**– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మేజర్ న్యూస్: ఆగస్టు 7వ తేదీ నుంచి పట్టణ ప్రజలకు బైపాస్ రోడ్డులో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సోమవారం మదన పల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద జరుగుతున్న బైపాస్ రోడ్డు పనుల ను ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 7 సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం పార్టీ, కేంద్రంలోని ప్రభుత్వం (డబుల్ ఇంజన్ సర్కార్) కలిసి రూ.250 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కానీ వైసీపీ ప్రభుత్వం వల్ల రోడ్డు నిర్మాణం ఆగిపోయే పరిస్థితి వచ్చిందని, టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక, సంవత్సరం కాలంగా అధికారులతో చర్చించి పనులను వేగవంతం గా జరిగేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆగస్టు 7వ తేదీ నుంచి వాహనాలు రాకపో కలు బైపాస్ రోడ్డు మీదుగా పట్టణంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, కదిరి ఆర్టీవో ఎన్ వి ఎస్ శర్మ, డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మున్సి పల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, జనసేన ఇంచార్జ్ భైరప్రసాద్, ఆర్టీసీ డిఎం మైనుద్దిన్ విద్యుత్ శాఖతోపాటు ఇతర శాఖల అధికా రులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు



# ఫిర్యాదు దారుల సమస్యలు తక్షణం పరిష్కరించండి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు అధికారులు తమ తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు ఫిర్యాదుదారులు ఎస్పీ ముందు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కదిరి సమీపంలోని కుటాగళ్ళు గ్రామానికి చెందిన ఎం మల్లమ్మ తన భర్త శంకర్ తన తనపై తరచూ వేధింపులు గురి చేస్తూ దాడులు చేస్తున్నాడని ఉన్న ఇద్దరు బిడ్డలను అతని బారి నుండి రక్షించడానికి వేరేచోట కాపురం ఉన్నామని అక్కడికి సైతం తరచూ ఇంటికి వచ్చి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేస్తుంటారని తరచూ మద్యం సేవించి మా పై దాడికి యత్నిస్తుంటాడని ఆమె ఎస్పీ ముందు కన్నీరు మున్నీరయ్యారు. పెనుగొండ మండలం నాగలూరు, గ్రామానికి చెందిన శిరీష తన అత్తమామలతో ప్రాణహాని ఉందని, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆమె ఎస్పీ ముందు న్యాయం చేయాలని వేడుకొంది. సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా చట్ట పరిధిలోని సమస్యలన్నింటిని గుర్తించి పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధితునికి అండగా ఉంటాం

**- సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల రెండు రోజుల కిందట జరిగిన వడ్డీ చెల్లించలేదని చేనేత కుటుంబములపై దాడి చేసిన వైరల్ వీడియోలు సామాజిక మధ్యంలో చోటుచేసుకున్నాయి. దీంతో రాజకీయ పార్టీ ప్రతినిధులు, పోలీసులు సీరియస్ గా తీసుకోవడం జరిగింది.అప్పు తీర్చలేదని రమణ ఇంటిపై రాజా అనుచరులు విచక్షణారహితంగా దాడి చేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి వారిపై ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబమును పరామర్శించారు. అనంతరం మీకు న్యాయం జరిగేంతవరకు తాము అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని, ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఈ పది రూపాయల వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలను ఇకనైనా నియంత్రించాలని, పేద ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం గట్టిగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసులు కూడా వడ్డీ వ్యాపారస్తులపై నిరంతరం నిఘా పెట్టి, పేద ప్రజలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా పేద ప్రజల జీవన విధానం కొంటుపడిందని, ఇటువంటి వ్యాపారస్తులకు ప్రభుత్వమే రుణాలు ఇచ్చి ఆదుకునే విధంగా చేస్తే, వడ్డీ వ్యాపారస్తులను నియంత్రించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, జేవి రమణ, ఆదినారాయణ, నాగార్జున, అయూబ్ ఖాన్, హరి తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి సహకారంతో కదిరి అభివృద్ధికి కృషి

**- పట్టణంలో 38 లక్షలతో హైమాస్ లైట్లు ఏర్పాటు**
**- టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటుకు శ్రీకారం**
**-కదిరి పట్టణ నలువైపుల రైతు బజార్లు ఏర్పాటు**
**- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి,మేజర్ న్యూస్ :**పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో తిరు వీధులలో విద్యుత్ అంతరాయం కలగకుండా అండర్ కేబుల్ కు ఏర్పాటుకు సుమారు రూ.5 కోట్ల తో పనులు ప్రారంభిం చినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం నందు పట్టణాభివృద్ధిపై అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ కదిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు టెంపుల్ సర్క్యూట్ ను కదిరి కేంద్రముగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే వెల్లడిం చారు. పట్టణ ప్రజలు తమ వంతు బాధ్య తగా పట్టణాభి వృద్ధికి తోడ్పాటున అందిం చాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలో విద్యుత్ అంతరాయం లేకుండా ఐమాక్స్ విద్యుత్ టవర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా గతంలో కూటమి ప్రభుత్వ హయాంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు ప్రభుత్వం తరఫున తీసుకొచ్చేలా ఏర్పా టు చేయడం జరిగిం దని తెలియజేశారు. అంతేకాకుండా పట్టణంలో ప్రధానంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పూర్తిగా రూపు మాపడానికి బైపాస్ రోడ్డు ఆగస్టు ఏడో తేదీ నుండి ప్రారంభమవుతుందని తద్వారా పట్టణంలోకి పెద్ద వాహనాలు, బస్సులు, బైపాస్ రోడ్డు మీద గాని రాక పోకలు సాగించే లా చర్యలు చేపడతా మని, ఆ లోపు అధికా రుల సైతం వాహనదా రులకు అవగాహన కల్పించాలని ఆదేశిం చారు. పట్టణంలో ప్రత్యేక నిఘా కోసం రూ.43 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, సోమ వారం వీటి ప్రారంభో త్సవం చేయాలని భావించామని అయితే జిల్లా ఎస్పీ అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోవడంతో వీటి ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశామని ఎమ్మెల్యే తెలిపారు. కదిరి ప్రాంతంలోని రైతులకు ఉపయోగప డేలా పట్టణ నలు మూలల రైతు బజార్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజే శారు. అలాగే స్మశాన వాటికలు సైతం ఏర్పాటు చేయడం జరుగుతుం దని వివరించారు. పట్టణాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తన కృషి చేస్తున్నానని పట్టణ ప్రజల సైతం సమిష్టిగా తమ వంతు సహకారం అందించా లని, అధికారులు కూడా ముందుం డాలని ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మున్సి పల్ కమిషనర్ కిరణ్ కుమార్, కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, డి.ఎస్.పి శివన్నా రాయణ స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షా దున్నీ సా, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, సంధ్యారాణి, మహిళ నాయకురా లు పర్వీన్ భాను, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, జనసేన ఇన్చార్జి భైరవ ప్రసాద్, ఆర్టీసీ డిఎం మైను ద్దీన్, పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, బిజెపి నాయకులు తలుపుల గంగాధర్, కౌన్సిలర్లు, నాయ కులు కొలిమి జిలాన్, ఇస్మాయిల్, కేస్ బహావుద్దీన్, బాబయ్య, ఆల్ఫా ముస్తఫా, నౌషాద్, రాజశేఖర్ బాబు తో పాటు వివిధ శాఖల అధికారులు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కుల కోసం పోరాడటమే నేరమా..?

**-ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసగానెపల్లి కుల్లాయప్ప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల హక్కుల కోసం పోరాటమే నేరమా అని ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాస గాని పల్లి కుల్లాయప్ప తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే క్రమంలో ధర్మవరం పోలీసులు ముట్టడి జయంతో ఉద్రిక్తత నెలకొన్నది. పోలీస్ స్టేషన్లో తెల్లవారుజామున నాలుగు గంటలకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించి సాయంత్రం వారిని విడుదల చేశారు. అనంతరం వాడు మీడియాతో మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ప్రశ్నించడమేనా నేను చేసిన తప్పు అని తెలుపుతూ న్యాయం కోసం పోరాడుతున్న నాయకులను అణిచివేయాలని చూస్తే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మా పోరాటాన్ని ఎలాంటి బెదిరింపులు అరెస్టులు అడ్డుకోలేవు అని తెలిపారు. పేదల కోసం, బలహీనవర్గాల కోసం పోరాటం నిత్యం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఇలాంటి దుశ్చర్యకు ప్రభుత్వం మా గొంతును అణిచివేయాలన్న ధోరణిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నాగదేవత విగ్రహాల ప్రతిష్టాపన



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** శ్రావణ మాసం నాగుల చవితి సందర్భంగా పట్టణంలోని బీటీపీ లేఅవుట్లో నిర్మాణంలో ఉన్న శ్రీ అయోధ్య కళ్యాణ సీతారాముల దేవాలయ ఆవరణలో సోమవారం నాగదేవతల విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయకమిటీ అధ్యక్షులు బంగి ఉమాశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా నాగదేవతలకు పంచామృతాభిషేకం, హోమం, విగ్రహాల ప్రాణప్రతిష్ట జరిపి పాలాభిషేకం గావించినట్లు తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నసంతర్పణ గావించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి జగదీష్, ప్రచార కార్యదర్శి పతకమూరి ప్రకాష్, సభ్యులు తిమ్మారెడ్డి, వడ్డే గోవింద, డి. వెంకటేశులు,, చంద్రారెడ్డి, గుంటూరు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు హీరేహాళ్ మండలంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీవాసులు పర్యటన



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** హీరేహాళ్ మండలంలో మంగళవారం రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సుపరి పాలనలో భాగంగా మండలంలోని మల్పనగుడి, ఓబులాపురం గ్రామాలలో పర్యటించినట్లు తెదేపా సీనియర్ నాయకుడు, మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. తెదేపా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని అని విజ్ఞప్తి చేసారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో దూసుకుపోతున్న ఎమ్మెల్యే కాలవ

**- గజమాలతో ఘన స్వాగతం పలికిన రంగ చెడు గ్రామ ప్రజలు**

**గుమ్మగట్ట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుని పోయి ప్రజల మనసును గెలుచుకున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం భాగంగా సోమవారం మండల పరిధిలో రంగుచేడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ ప్రభుత్వం పథకాల ద్వారా పేదలకు ఆర్థిక పరిపుష్టి కలిగించి పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కాల శ్రీనివాసులు అన్నారు.ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక పరిపుష్టి కలిగించి, పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. "సుపరిపాలనలో తొలి ఏడాది" కార్యక్రమంలో భాగంగా కలగోడు గ్రామంలో సోమవారం ఆయన తమ పరిపాలనలో చేపట్టిన పథకాల గురించి ప్రచురించిన కరపత్రాలను అందజేసి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో ప్రభుత్వం అందజేసిన సామాజిక పింఛన్లు,



ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ, తల్లికివందనం తదితర పథకాలపై ఆయన లబ్దిదారులను వివరించారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందక పోతే, అలాంటి వారిని గుర్తించి వెంటనే పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న చంద్రబాబు



ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న , మండల కన్వీనర్ గిరి మల్లప్ప, బేలోడు యువ నాయకుడు సంజీవ, టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అక్రమాలపై విచారణ జరిపించాలి

### - ఇన్‌చార్జ్ కలెక్టర్‌కు దళిత సంఘాల ఫిర్యాదు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కో ఆర్డిటనేర్ (డిసివో) కార్యాలయంలో ఎనిమిదెళ్లుగా చేస్తున్న ఆ ఔట్ సోర్సింగ్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని జిల్లా దళిత సంఘాల నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణశర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఎనిమిదెళ్లుగా డిసివో కార్యాలయంలోనే పనిచేస్తూ... గురుకుల పాఠశాలల్లో జరిగే టెండర్లలోనూ, గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు, పాఠశాలల్లో జరిగే 5వ తరగతి, ఇంటర్మీడియెట్ అడ్మిషన్లలోనూ అక్రమాలకు పాల్పడుతూ సంపాదనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేశారు. గురుకుల పాఠశాలల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అనారోగ్యాలతో బాధపడుతున్నా బదిలీలు చేయని డిసివోలు.. ఏనిమిదెళ్లుగా ఒకే కార్యాలయంలో పనిచేస్తున్న ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై అవినీతి ఆరోపణలు వస్తున్నా డిసివో కార్యాలయంలో ఎందుకు కొనసాగిస్తున్నారని, అతన్ని వెంటనే డిసివో కార్యాలయం నుంచి పాఠశాలలకు పంపించాలని, అతని అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు యల్లన్న, పెద్దన్న, నగేష్, మల్లి, రమణ, చిన్న ఆంజినేయులు,అక్కులప్ప ఫక్కీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన..

### జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..




పుట్టపర్తి, మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండు రోజుల పాటు శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి 30వ తేదీ సాయంత్రం 4:45 గంటలకు న్యూ ఢిల్లీ నుండి బెంగళూరు విమానాశ్రయానికి బయలుదేరి 7:45 గంటలకు బెంగళూరుకు చేరుకుంటారని, ఆ రాత్రి బెంగళూరులో బస చేస్తారన్నారు. 31వ తేదీ బెంగళూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి ఉదయం 9:30 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటారని, 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పుట్టపర్తిలో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. సాయంత్రం 4:00 గంటలకు పుట్టపర్తి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి ధర్మవరం చేరుకుంటారని, ఆ రాత్రి ధర్మవరంలో బసచేస్తారన్నారు. ఆగస్టు1వ తేదీఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ధర్మవరంలో నిర్వహించనున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారన్నారు. సాయంత్రం 5:40 గంటలకు ధర్మవరం నుండి విజయవాడకు వెళతారని కలెక్టర్ తెలిపారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా విద్యార్థి నాయకుల నియామక వేడుక

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలోని నారాయణ పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ గర్ల్, హెడ్‌బాయ్ ల నియామకాలను వేడుకలాగా ఘనంగా నిర్వహించారు,స్కూల్ విద్యార్థులను నియమించారు, ఇన్వెస్టిట్యూర్ వేడుక అనేది ఒక వ్యక్తికి అధికారిక హోదా లేదా గుర్తింపును అందిస్తుంది విద్యార్థులు పదవిలోకి ప్రవేశించే సందర్భం విద్యార్థులు తమ నాయకత్వ స్థానాలకు ఎన్నికైన వారికి బాధ్యతలను తెలియజేస్తూ విద్యార్థులలో ఈ వేడుక నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోపాటు సహాయపడుతుందని పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు, స్కూల్ కేబినెట్ ఎలక్షన్స్ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విధానం గురించి అవగాహన పెంపొందించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల జిల్లా అధికారి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ రాజేష్, పరిపాలన అధికారి నవీన్, అకడమిక్ డీన్ పరమేశ్, వైస్ ప్రిన్సిపాల్ సువర్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేశారు.



# ఎస్సీ,ఎస్టీల సమస్యలపై ఇంత నిర్లక్ష్యమా?

### - ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా పరిష్కరించరా? - కలెక్టరేట్‌లో దళిత సంఘాల నిరసన

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీలకు జరుగుతున్న అన్యాయలు, భూ సమస్యలపై ఎన్ని సార్లు ఆర్జీలు ఇచ్చినా పరిష్కారం చూపడం లేదని, ఎస్సీ,ఎస్టీ ప్రజల సమస్యలపై ఇంత చూలకనగా చూస్తారా అని జిల్లా దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. అనంతరం ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మను కలసి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ప్రజలకు చెందిన భూముల ఆక్రమణ, ఆన్‌లైన్ సమస్యలను పరిష్కరించాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం చేయాలని ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాల్లో ఆర్జీలు ఇవ్వడం తప్ప పరిష్కారం చూపడం లేదని వాగ్వావాదానికి దిగారు. రాజకీయ నాయకులు, పలుకబడిన ఉన్న వ్యక్తులకే రెవిన్యూ అధికారులు, పోలీసులు సత్వరమే సమస్యల పరిష్కారం చూపుతున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, వేధింపులు, హత్యలు, ఆత్యాచారాలపై అధికారు



లకు వినతిపత్రాలు అందచేసి బాధితులకు న్యాయం జరగలేదని, ఎస్సీ,ఎస్టీలంటే అధికారులకు ఇంత చిన్న చూపు అని ప్రశ్నించారు. ఎస్సీలని మమ్మలి వెనుక్కు జరగమంటారా, మమ్మలి అవమానిస్తారా అని నాయకులు నిరసన తెలియజేశారు. డిఆర్వో మలోలా కలుగజేసుకుని ఎస్సీ,ఎస్టీల సమస్యలపై ఆర్జీలు ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయని వాటి రెవిన్యూ అధికారులను పిలిపించి కలెక్టర్ సమక్షంలో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. దీంతో ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు ఆందోళన విమర్శించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు యల్లన్న, పెద్దన్న, నగేష్, మల్లి, రమణ, చిన్న ఆంజినేయులు,అక్కులప్ప ఫక్కీరప్ప, పాల్గొన్నారు.

## పోలీస్ ఆంక్షలతో ఇబ్బందులకు గురైన ప్రయాణికులు..

పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టడానికి రెండు వర్గాలు వస్తున్నాయన్న సమాచారంతో పోలీసులు పలు ప్రాంతాలలో చేపట్టిన ఆంక్షలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎటువంటి ఆందోళనలు నిర్వహించడానికి అనుమతులు లేవని పోలీసులు రెండు రోజుల క్రితం ప్రకటన విడుదల చేశారు. ఇదిలా ఉండగా కలెక్టర్ కార్యాలయం ఎదుట ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కు వ్యతిరేకంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వర్గీయులు ఆందోళన నిర్వహించడానికి వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి వర్గీయులు ఆందోళనకు వస్తే తాము సైతం ఆందోళనకు సిద్ధమని ఆదినారాయణ యాదవ్ వర్గం ప్రకటించడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. పుట్టపర్తి పట్టణ సమీపంలోని కర్ణాటక నాగేపల్లి, చిత్రావతి రోడ్డు, ఎనుములపల్లి కూడలి, డీఎస్పీ కార్యాలయం వద్ద పోలీసులు భారీగేట్లు ఏర్పాటు చేసి విస్తృత బందోబస్తు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీగేట్లతో పాటు పెద్ద సంఖ్యలో పోలీసులను మొహరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు



జిల్లాలోని 32 మండలాల నుంచి ప్రజలు తమ సమస్యలపై వినతులు ఇవ్వడానికి పుట్టపర్తికి విచ్చేశారు. పెనుకొండ, గోరంట్ల, హిందూపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలను ఎనుములపల్లి కూడలిలో నిలిపివేసిన పోలీసులు ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు పట్టణంలోకి రాకుండా బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, వికలాంగులు, ఇతరులు ఎనుములపల్లి కూడలి నుంచి నడుచుకుంటూ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. రెండు వర్గాల నాయకులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టనున్నట్టు పేర్కొనగా వారిని నియంత్రించాల్సిన పోలీసులు ఏకంగా బస్సుల రాకపోకలను నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

## కోర్టు పరిధిలో ఉన్న భూమిలో ఒక్కరికే పరిహారం..

### - అధికారుల మాయాజాలంపై ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు..

పుట్టపర్తి, మేజర్ న్యూస్: రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవలేదన్నట్టు రెవెన్యూ అధికారులు తలుచుకుంటే ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు కనికట్టు చేయవచ్చునని నిరూపించారు. నల్లమాడ మండలంలోని పుల్లగంపల్లి గ్రామ సమీపంలో కల ఓ సర్వే నెంబర్ కు సంబంధించి రెండు వర్గాల వ్యక్తులు భూ వివాదానికి సంబంధించి కోర్టుకు వెళితే అందులో కొందరు రైతులను పక్కనపెట్టి కేవలం ఒక్కరు మాత్రమే అర్హుడు అన్నట్టు జాతీయ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి ఆయనకు పరిహారం వచ్చేలా చకచక ఫైలును ముందుకు పంపించారు. ఈ విషయం తెలిసి మేము పరిహారం పొందేందుకు అర్హులం అంటూ మిగిలిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాలలోకి వెళితే నల్లమాడ మండలం పులగంపల్లి గ్రామ సర్వే నంబర్ 382-3, 383లో జక్కల వెంకట్రావు, ఇడగొట్టు వెంకట రాముడు, సీతామహాలక్ష్మి, కె.శ్రీరాములు అనే రైతులకు 4.74 ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి భాగ పరిష్కారం కాకపోవడంతో రైతుల మధ్య వివాదం చెలరేగింది. ఇరు వర్గాల వారు కదిరి సివిల్ కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారానికి సంబంధించి 2019 నుంచి కోర్టులో వాదనలు నడుస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో ముద్దనూరు నుంచి కొడికొండ చెక్ పోస్ట్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారికి సంబంధించి ఆ సర్వే నెంబర్ లో 75 సెంట్లు భూమి రహదారి విస్తరణకు సేకరించారు. పరిహారం పంపిణీలో అధికారులు ఒక్కరికి మాత్రమే వర్తించేలా ఆగమేఘాలపై నల్లమాడ తహసిల్దార్ కార్యాలయం నుంచి ఫైలును ఆర్డీవో కార్యాలయం నకు ఆపై జాయింట్ కలెక్టర్ కు పంపించేశారు. కోర్టు పరిధిలో ఉన్న భూ వ్యవహారానికి సంబంధించి పరిహారం పంపిణీ చేయడంలో అధికారులు పక్షపాతం చూపుతూ ఒకరికి మాత్రమే మేలు చేకూరేలా వ్యవహరించడం వెనక పెద్ద తతంగమే నడిచిందనే ఆరోపణలు



వ్యక్తం అవుతున్నాయి. భూవివాదానికి సంబంధించి కోర్టును ఆశ్రయించామని కోర్టు తీర్పు రాకముందే ఆ సర్వే నెంబర్ కు సంబంధించి ఒక వ్యక్తికి మాత్రమే భూమికి సంబంధం ఉన్నట్లు రెవెన్యూ అధికారులు రికార్డులు తయారు చేయడం పై మిగిలిన రైతులు గగ్గోలు పెడుతున్నారు.

### రెవెన్యూ అధికారులకు ఆమ్యామ్యాలు..

పులగంపల్లి గ్రామ సర్వేనెంబర్ 382-3, 383లో మిగిలిన రైతులను కాదని ఒక్కరికే పరిహారం అందించేందుకు రెండు రోజుల వ్యవధిలో ఫైల్ చకచకా ముందుకు వెళ్లిపోవడం వెనుక మండల స్థాయి రెవెన్యూ అధికారికి ఆమ్యామ్యాలు అందాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోర్టు పరిధిలో ఉన్న భూమి అయినప్పటికీ వాటన్నింటిని పక్కనపెట్టి ఆ ఒక్కరికే పరిహారం అందించేందుకు ఆ అధికారి ముందుండి అన్నీతానై వ్యవహరించినట్లు బాధిత రైతులు వాపోతున్నారు. ఏళ్ల తరబడిగా భూ వివాదానికి సంబంధించి కోర్టు చుట్టూ తిరుగుతున్నామని సమస్య పరిష్కారం కాకనే ఒక్కరికి మాత్రమే పరిహారం అందజేసి మమ్మల్ని ఇబ్బందులు పాలు చేస్తారా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## హిందూపురంలో తీరనున్న దోమల బెడద

హిందూపురం/హిందూపురం టౌన్, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి సోమవారం అధునాతన సాంకేతికత గల 15 స్ప్రేయర్లు,రెండు ఫాగింగ్ మిషన్లను తీసుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఫాగింగ్ మిషన్లను పరిశీలించి అవి ఏ విధంగా పనిచేస్తాయో వాటి పనితీరు ఎలా ఉంటుందో అని అక్కడే వాటి పనితీరును పరీక్షించారు. ఇంతకు ముందు ఉన్న ఫాగింగ్ మిషన్ల కంటే ఇప్పుడు వచ్చిన వాటితో ఫాగింగ్ చేయడానికి చాలా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. నాలుగు డివిజన్ లలో ఫాగింగ్ మిషన్ ఉపయోగించి దోమల బెడద లేకుండా చేస్తామని, అదేవిధంగా స్ప్రేయర్ల ద్వారా స్ప్రే చేయడం వల్ల కాలువలలో ఉన్న దోమల లార్వాదశ లోనే ఉత్పత్తి కాకుండా చేయవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఇంకనూ 15 స్ప్రేయర్లు, 2 ఫాగింగ్ మిషన్లు పది రోజుల్లో వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. శంకర్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సదరం పేరుతో అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు చేపట్టండి

అనంతపురం, మేజర్ న్యూస్ : సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ పేరుతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్న విషయాలు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ షారోన్ సోనియా స్పష్టం చేశారు. సాకే శివయ్య పేరుతో గతంలో ఆరోగ్యశ్రీ ద్వారా డబ్బులు చెల్లిస్తామని వసూళ్లకు పాల్పడిన వైనం బహిర్గతమైందని తెలిపారు. అతను రోగులతో మాయమాటలు చెప్పి అక్రమాలకు పాల్పడినట్లుగా గతంలో గుర్తించామని తెలిపారు. మరోసారి సదరం రీ వెరిఫికేషన్ కోసం తనను సంప్రదిస్తే వాటిని ధ్రువీకరించేలా చేస్తానని మరోసారి మోసం చేసి మాయం మాటలు చెబుతూ మభ్యపెడుతున్నారన్న ఆవరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయని అతనిపై చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ఎలాంటి తప్పుడు అంశాలను ప్రజలు నమ్మవద్దని వారు తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహించే వారిపై తప్పుడు వ్యవహారాలతో ఇష్టానుసారంగా వ్యవహరించరాదని వారు హెచ్చరించారు. సంబంధిత నకిలీ వ్యవహారాలతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ అంశంపై ఉన్నతాధికారులకు కూడా నివేదికలను అందించామని తెలిపారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టం చేశారు.

## సూగూరు ఆలయ మాజీ అధ్యక్షులు దాస రవీంద్రనాథ్ మృతి తీరనిలోటు

### - మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం సుగూరు ఆంజనేయ స్వామి ఆలయం మాజీ అధ్యక్షులు దాసా రవీంద్ర నాథ్ మృతదేహాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి ఘన నివాళు లర్పించారు. సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంకు దాస రవీంద్రనాథ్ చేసిన సేవలు మరువలేమని అలాగే రోటరీ క్లబ్ లో అనేక సేవా కార్యక్రమాలు చేశారని సుదీర్ఘ కాలం పాటు హెచ్చిఎఫ్పి కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, జెపికె రాము, కౌన్సిలర్ రాఘవేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు అమరనాథ్ డైమండ్ బాబా బాలసుబ్రమణ్యం, అన్వర్, పాల్గొని నివాళులర్పించారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని కొండక మర్ల పాఠశాల నుంచి బత్తినపల్లి పాఠశాలకు ఉపాధ్యాయుడు భార్గవ్ రెడ్డి బదిలీ అయ్యారు. సోమ వారం కొండకమర్ల పాఠశాల ఉపాధ్యా యులు పూల మాలలు, దుశ్శాలు వలతో సన్మానిం చారు. అనంతరం పిల్లలకు నోట్ బుక్కులు ఇవ్వడం పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు మాధవి , సోము, సురేశ్ , మునే నాయక్, ద్వారకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్తింటి వారు మోసం చేశారు.. న్యాయం చేయండి..

### - భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన..



పుట్టపర్తి మేజర్ న్యూస్: భర్తతోపాటు అత్తమామలు తనను మోసం చేశారని పేర్కొంటూ ఓ మహిళ భర్త ఇంటి ఎదుట ఆందోళనకు దిగింది. బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిలమత్తూరు మండలంలోని మరవ కొత్తపల్లి గ్రామానికి చెందిన సూర్యనారాయణ కుమార్తె అయినా తనను పుట్టపర్తి మండల పరిధిలోని యనుమలపల్లి గ్రామానికి చెందిన గంగాధరప్ప కుమారుడు శ్రీనివాసులు అనే వ్యక్తికి ఇచ్చి గత ఏడాది ఫిబ్రవరి 16న వివాహం జరిపించారని అనిత తెలిపింది. వివాహం జరిగిన కొంతకాలం నుంచి తన భర్త మద్యం సేవిస్తూ అమర్యాదగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతూ పుట్టింటికి పంపించి వేశాడు. తన భర్తతో పాటు అత్తమామలు తనను వేధిస్తూ ఇబ్బంది పెడుతున్నారని, ఈ విషయం మా తల్లిదండ్రులకు చెప్పగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేశారన్నారు. వివాహం జరిగి 18 నెలలు అవుతుండగా, తనను భర్తతోపాటు కుటుంబ సభ్యులు ఇంటిలోకి రానివ్వడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ నాలుగు రోజుల నుంచి ఎనములపల్లిలోని భర్త ఇంటి వద్ద అనిత బైఠాయించింది. ఇప్పటికే పెద్దమనుషులు పలుమార్లు పంచాయతీలు చేశారని, భర్తతోపాటు అత్తమామలు తనను ఇంటిలోకి రానివ్వడం లేదంటూ అనిత నాలుగు రోజులుగా భర్త ఇంటి ఎదుట నిరసనకు దిగింది. అనితకు తోడుగా వారి తల్లిదండ్రులు సైతం ఇక్కడే ఉంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. తన భర్త శ్రీనివాసులు, అత్తమామలు వేధిస్తున్నారన్న విషయంపై పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు గత ఏడాది అక్టోబర్ ఒకటో తేదీ ఫిర్యాదు చేశామని బాధితురాలు తండ్రి సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇక్కడ ఎలాంటి న్యాయం జరగకపోవడంతో చిలమత్తూరు పోలీస్ స్టేషన్ నందు జూన్ 18వ తేదీ ఫిర్యాదు చేయగా అక్కడ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే నెల 23వ తేదీ చిలమత్తూరులో పెద్దమనుషులు పంచాయతీ నిర్వహించి శ్రీనివాసులు కుటుంబ సభ్యుల నుంచి వివాహం జరిగిన సమయంలో చేసిన ఖర్చుతో పాటు రెండు ఎకరాల భూమి అనితకు రాసిచ్చే విధంగా ఖరారు చేశారు. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం వాటిని చెల్లించకపోవడంతో అనిత తిరిగి నాలుగు రోజుల క్రితం అత్తింటికి రాగా, ఆమెని ఇంటిలోకి రానీయకుండా తాళం వేసుకొని వెళ్లడంతో అనిత భర్త ఇంటి ఎదుట ఆందోళన కొనసాగిస్తోంది.

# ఘనంగా సింగల్ విండో అధ్యక్షుని ప్రమాణ స్వీకారం

అమరాపురం మేజర్ న్యూస్ జులై 28: మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణం నందు మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మరియు సింగల్ విండో డైరెక్టర్లు దాదా పీర్ ఖాన్, ధనుంజయ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ గుర్తింపునిచ్చి పదవులు ఇచ్చి గౌరవిస్తుందనడానికి గణేష్ నిదర్శనమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత అభిప్రాయాలకు తావు లేకుండా కష్టపడి నియోజకవర్గ అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని తెలియజేశారు. ముఖ్యంగా పార్టీ నిర్ణయం మేరకు మండల కన్వీనర్ మండలానికి పార్టీ బలోపేతానికి సుప్రీమ్ గా వ్యవహరిస్తారని తెలియజేశారు. తాగునీరు సాగునీరు శాశ్వత ఉద్యోగ భద్రత కు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కలిగల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గానికి రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ , చైర్మన్ ల నియామకాలపై ఇప్పటికే హై కామెంట్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క లిగలకు సమీక్షిత స్థానం కల్పించి తీరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, రొల్ల సింగల్ విండో అధ్యక్షుడు దాసిరెడ్డి,



కన్వీనర్ జీకే ఈరన్న, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, నాగవనపల్లి మంజునాథ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, వ్యాపారవేత్త తెలుగుదేశం నాయకుడు మారుతి ప్రసాద్, కుంచెటి ఒక్కలిగా కన్వీనర్ వి పాండురంగప్ప, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతరాయ, టెంపుల్ చైర్మన్ కరే గౌడ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మిరపసముద్రం కృష్ణమూర్తి, నిద్ర గట్ట మాజీ సర్పంచ్ హనుమంతరాయ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరుపాక్షి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివకుమార్, జనసేన నాయకుడు శివకుమార్, యాదవ్ శివరాం బూత్ ఇంచార్జ్ ప్రభాకర్, ఎక్స్ ఎంపీటీసీ చంద్రప్ప, బసవనపల్లి సీనియర్ నాయకుడు పరమేశ్వరప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు నాగరాజు, వెంకటేశు తెలుగుదేశం పార్టీ నాయకులు రఘు, నవీన్ కుమార్, చెన్నప్ప, మంజు తారక్, హేమావతి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, డీలర్లు, బూత్ ఇన్చార్జులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా పద్మశాలి బహోత్తమ సంక్షేమ సంఘం కమిటీ



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీభక్తమార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జింకా వసుంధర మరియు పద్మశాలి పెద్దల సమక్షంలో సోమవారం పద్మశాలి బహో త్తమ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, ఆలయ ధర్మకర్త శ్రీరామ్ ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు పోరాళు గోవిందరాజులు తెలిపారు. అధ్యక్షుడిగా అరవా శివప్ప, ప్రధాన కార్యదర్శిగా చుంచుల నాగప్ప, ఉపాధ్యక్షులుగా సోమా పాండు, పోరాళు శివకుమార్, శ్రీరాముల సిద్దప్ప, పెనుగొండ వెంకటేశులు, చుంచుల గౌరీ శంకర్, పొబ్బతి హనుమంతు, పోరాళు సురేంద్ర, సోమారాము, సహాయ కార్యదర్శులుగా వరదా శ్రీనివాసులు, పొబ్బతి ప్రసాద్, ఏరే ప్రసాద్, కొంగితి సత్యనారాయణ, ఉపధర్మకర్తగా చుంచుల వెంకటేశులు, మహేశం రామస్వామి, కోశాధికారులు గా చుంచుల వెంకటరమణ, అరవా శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శిగా భీమనపల్లి గురురాఘవేంద్ర ప్రసాద్, చుంచుల అనిల్ కుమార్, ఆడిటర్లుగా భీమనపల్లి నాగరాజు, కృష్ణమూర్తిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

### యూత్ నూతన కమిటీ ఎన్నిక

అలాగే యవజన నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నట్లు పద్మశాలి బహోత్తమ సంక్షేమసంఘ సభ్యులు తెలిపారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా భీమనపల్లి మహేష్, ఉపాధ్యక్షులుగా వగ్గారాము, ప్రధాన కార్యదర్శిగా పెనుగొండ రఘు, సహాయకార్యదర్శిగా వాసే చంద్రశేఖర్, కోశాదికారిగా సోమా తిప్పేస్వామి, సహాయకోశాధికారిగా పోలేపల్లి మల్లికార్జున మరియు సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. పద్మశాలి బహోత్తమ సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన కమిటీల సభ్యులు తెలిపారు.

## రైలు ఢీకొని యువతికి తీవ్ర గాయాలు



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని విద్యారణ్య పాఠశాల ఎదుట ఉన్న రైల్వే ట్రాక్ పై రైలు పట్టాలను దాటుతున్న సమయంలో వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ఢీకొన్న సంఘటనలో గుర్తుతెలియని యువతికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం ఐటిఐ కళాశాల నుంచి విద్యారణ్య పాఠశాల వైపుకు రైల్వే పట్టాలను దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో యువతికి తీవ్ర గాయాలు అయ్యాయి . దీంతో ఆమెను స్థానికులు 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## కాశీలో తెలుగు సంగమం..

### – శతావధానంలో పాల్గొన్న డాక్టర్ ప్రపుల్ల

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కాశి విశ్వనాథ సన్నిధానంలో శ్రీ శృంగేరి శంకర మఠం ఆధ్వర్యంలో వజ్రోత్సవ భారతి సందర్భంలో దర్శనమ్ కాశి తెలుగు సంగమం కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజులపాటు 25,26,27 ఉదయం 10 గంటలనుండి 1 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు శతవధాన కార్యక్రమాలు నిర్వహించారు. త్రి భాష మహా సహస్ర అవధాని బ్రహ్మశ్రీ డాక్టర్ వద్దిపర్తి పద్మాకర్ రావు 25వ శతావదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం నగరానికి చెందిన విశ్రాంత సంస్కృత ఆచార్యులు డాక్టర్ ప్రపుల్ల శతావదానంలో పృచ్ఛకలుగా వ్యవహరించారు. కార్యక్రమం చివరి రోజున ఆమె మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యం నలు దిశల వ్యాపించింది. శతావ దాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం నిర్వాహకులు ప్రభువులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.

## నిత్యానంద ఆశ్రమానికి రక్షణ కల్పించాలి

### – జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పామిడి పట్టణంలో ఉన్న నిత్యానంద స్వామి ఆశ్రమాన్ని ఖాళీ చేయించాలని.... గోపాల్ రెడ్డి, సూర్యచంద్ర రెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యం చేస్తున్నారని... వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీ ఆర్ దాస్ ఆధ్వర్యంలో నిత్యానంద స్వామి శిష్యులు చంద్రశేఖర్ ,నరసింహులు , పెద్దలయ్య , మద్దిలేటి , పెద్దయ్య ,ఇతర మహిళలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ పామిడిలోని నిత్యానంద స్వామి ఆశ్రమంలో నరసింహులు పై గోపాల్ రెడ్డి ,సూర్య చంద్రారెడ్డి వ్యక్తులు ఆశ్రమంలోకి వెళ్లి చెప్పు కాలుతో మొకం మీద తిప్పుతూ ఆశ్రమం ఖాళీ చేయకపోతే దళితులను అసలు రాకుండా చేస్తామని , మిమ్ములను తంతే గాని బుద్ధి రాదని దౌర్జన్యం చేశారన్నారు. ఈ విషయం పై తాము పామిడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. నిత్యానంద ఆశ్రమానికి ఆధారాలతో పాటు , పట్టణం లో ఆశ్రమ ఆఫీస్ కూడా రిజిస్ట్రేషన్ చేశారన్నారు . ఇన్ని అధికారాలు ఉండి వారానికి ఒకసారి , అమావాస్య పూర్ణిమ రోజు భజనలు చేస్తూ దాదాపు 60 మంది శిష్యులు ఉపదేశం కూడా పొందుతున్నారని తెలిపారు. కావున జిల్లా ఎస్పీ స్పందించి నిత్యానంద ఆశ్రమానికి రక్షణ కల్పించి... గోపాల్ రెడ్డి, సూర్యచంద్ర రెడ్డి ల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సూరి , చంద్ర శేఖర్ , నరసింహులు , రామాంజీ , శేఖర్ , పెద్దలయ్య , శివ , మద్దిలేటి, వికలాంగ పెద్దయ్య , గురు ప్రసాద్ , మహిళలు కూడా పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో డ్రోన్‌ల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ.జగదీష్ , ఆదేశాలతో, అనంతపురం జిల్లా వ్యాప్తంగా, కళ్యాణదుర్గం పట్టణంలో పోలీసులు డ్రోన్లు ఎగురవేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, వివిధ కాలనీల్లోని వాహనాల రాకపోకలను సమీక్షించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రధాన దృష్టి సారించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా డ్రోన్లు ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకున్నారు.



# కూటమి పాలనపైనిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే

### – హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్న చంద్రబాబు



నల్లమాడ, మేజర్ న్యూస్ :తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి 14 నెలలు గడిచిన ఎన్నికల హామీలలో ఇచ్చిన ఏ ఒక్కటి నెర వేర్చలేదని తెలుగు దేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పుట్టపర్తి నియోజ కవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నిప్పులు చెరిగారు. మండలంలో సోమ వారం రెడ్డిపల్లి పంచాయతీలోని బాబు షూరిటీ.. మోసం గ్యా రెంటీ కార్యక్రమంలో భాగంగా పాల్గొని కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట మాట్లాడుతూ ఎన్ని కలలో ప్రజలకు అమ లు కాని హామీలు ఇచ్చి అవి నెరవేర్చ డంలో తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజ లకు అనేక తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ప్రజల నుంచి ఓట్లు వేయించుకొని గెలిచి అదే ఓట్లు వేసి గెలి పించిన ప్రజలకు పంగ నామాలు పీకారని ఆయన విమర్శిం చారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు ప్రతి నెల ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం అనేక వాగ్దానాలను అమలు పరిచి పేద ప్రజల పాలిట దేవుడిగా నిలిచిన జగన న్నను ప్రస్తుతం ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్నారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన ఆరు గ్యారెం టీల అమలను ప్రజలకు నెరవేర్చలేక నానా తంతాలు పడుతున్నారని విమ ర్శించారు. రైతులకు 14 నెలల పాలనలో తెదేపా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దా నాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం మహిళల కు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం నిరు ద్యోగ భృతి ఆడబి డ్డలకు 1500 పథకం తదితరాలను అమలు చేయలేక చతిక్ల పడ్డారన్నారు ఇచ్చిన వాగ్దానాలు నెరవే ర్చాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అమ్మేయా లని ప్రకటించిన మంత్రులు కూడా ఉన్నారన్నారు. హామీలు ఇచ్చే ముందు అవి నెరవే ర్చు తామా లేదన్న విషయాలను తెలుసు కుని ప్రజలకు తెలియ జేస్తే బాగుంటుందని సూచించారు. 14 నెలల పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారని ఎప్పుడె ప్పుడు ఎన్నికలు వస్తాయని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నిక లలో పార్టీకి కష్టపడి పని చేసిన వారికే అధిక ప్రాధాన్యత ఉంటుందని పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని తెలి పారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా గతంలో కార్య కర్తలను ఎమ్మెల్యేలను విస్మరించారని వీటిని గత అనుభవాలను గుర్తుంచుకొని పార్టీ అధినేతకు తెలియ జేసి రైతన్నల రుణా లకు సంబంధించి లక్ష రూపాయల రుణ మాఫీ చేయడానికి అధినేతతో మాట్లాడి 2029 ఎన్నికలలో మేనిఫెస్టోలో విడుదల చేస్తామన్నారు. ప్రస్తు తం తెలుగుదేశం ప్రభుత్వం కక్షపూ రితంగా వ్యవహరిస్తుం దని కార్యకర్తలు, నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లమాడ మండలం లో స్థానిక సంస్థల ఎన్నికలలో 14 పంచాయతీలకు 14 పంచాయతీలు సర్పంచులు గెలుపే ధ్యేయంగా పనిచే యాలని పనిచేసిన వారికే పదవులు దక్కు తాయని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పెన్షన్ల మంజూరులో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో గ్రామ సచివాలయా లలో దరఖాస్తు చేసు కున్న వారంలోనే అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిని అన్నిటిని ప్రజలు గుర్తుంచుకొని వైకాపా లనకు తెలుగుదేశం పాలనకు వ్యత్యా సాలు గుర్తించి మసులుకోవాలన్నారు. . పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు విభేదాలను పక్కనపెట్టి 2029 ఎన్నికలలో 175 సీట్లు 175 సీట్లు సాధించి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని పుట్టపర్తి నియోజకవర్గంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని గెలిపించు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. గ్రామాలలో వైఎస్ఆర్సీపి కార్య కర్తలపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతున్నా రని అందుకు భయప డాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ అండగా ఉంటుందని సూచించారు అనం తరం బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కరపత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొరకల రమణ, మండల వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, పార్టీ వివిధ రకాల క్యాడర్లకు చెందిన నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంగిరెడ్డి, ఆసం చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు నాయుడు, గోపేపల్లి ముక్తాపురం, జగన్మోహన్ రెడ్డి, కురుమాల రవిచంద్ర రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆసాది గంగిశెట్టి, మండల అధ్యక్షులు శంకర ఉపాధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ నాయక్ (అప్పల ), దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, జెసిబి.వేణుగోపాల్ రెడ్డి, కాయల సూర్య నారాయణ, మహ మ్మద్ షరీఫ్, సర్పం చులు, ఎంపీటీసీలు బొజ్జ నాయక్, శివారెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## బెల్టుషాప్ నిర్వాహకుడు అరెస్ట్

### – 27 మద్యం బాటిల్ సీజ్




తాడిపత్రి, మేజర్ న్యూస్:బెల్ట్ షాప్ పై తాడిపత్రి రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు.పోలీసుల వివరాల మేరకు మండల పరిధిలోని చిన్న పొలమడ గ్రామం దగ్గరలో ఉన్న గోడౌన్ వద్ద బెల్ట్ షాపుపై రూరల్ ఎస్సై ధరణి బాబు తన సిబ్బందితో కలిసి సోమవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా బెల్ట్ షాప్ నిరోహకుని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 27 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

### వాహనాలు తనిఖీ

తాడిపత్రి రూరల్ పరిధిలో పలుచోట్ల సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించని వాహనదారులు కు ఎం.వీ.ఐ చలానా విధించినట్లు సీఐ. శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి...



ముదిగుబ్బ ,మేజర్ న్యూస్: ఈనెల 31, ఆగస్టు ఒకటో తేదీన ధర్మ వరం పట్టణంలో నిర్వ హించి జిల్లా మహాస భలకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయా లని సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల మహాసభలో ధర్మవరం నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి మధు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా నిరంతరం పోరాటాలు చేస్తూ టిడిపి వర్గాల సంక్షేమా నికి నిరంతరం కృషి చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు, కేంద్ర , రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు చేపడు తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు, కార్పొ రేట్ దోపిడీ విధానా లకు, నియంతృత పోగడలకు వ్యతి రేకంగా చేపట్టాల్సిన ప్రణాళికల పైన, నానాటికి పెరిగిపో తున్న నిరుద్యోగ నివారణకు, రైతాంగ సమస్యల పైన చర్చించడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి సూచనలు ఇవ్వాలన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పోరాటం చేసే సిపిఐ పార్టీ మరింత బలోపే తానికి, ప్రజలలో మమేకం కావడానికి, మరింత ఉత్సాహంగా ప్రజా ఉద్యమంలో పాల్గొనే విధంగా చేపట్టాల్సిన చర్యల గురించి ఈ మహా సభలలో చర్చించడం జరుగుతుందని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆదేశాల మేరకు కార్యదర్శిగా రెండో సారి శ్రీనివాసులను, సహాయ కార్యదర్శు లుగా తిప్పయ్య, ఈశ్వరులను, వివిధ గ్రామాల కార్యదర్శు లుగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాబా రామకృష్ణ, అమర్నాథ్ చౌదరి, కృష్ణయ్యా, ఆదెప్ప, చిన్నప్ప, ప్రసాద్ నాయక్, వెంకటరాముడు, సరస్వతీ భాయి పాల్గొన్నారు.



## శ్రీ సాలిగ్రామ వైద్యఅభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రూపాయి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ సాలిగ్రామ వైద్య అభయ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని రూపాయి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి సతీసమేతంగా సోమవారం సందర్శించారు. శ్రావణమాసం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి దేవాలయ దేవాలయ విశిష్టతను ఆలయ కమిటీ సభ్యులు అర్చకుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదలను అందజేశారు.

## ప్రభుత్వం న్యాయం చేయాలి

కదిరి రూరల్, మేజర్ న్యూస్:ముదిగుబ్బ మండలం అడవి బ్రాహ్మణపల్లి తండాలో ఉన్న గిరిజనుల భూములను దౌర్జన్యంగా లాక్కొని నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించుకుని , గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఆ మండల ఎంపీపీ పై చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భూక్య రాంప్రసాద్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీపీ అధికారాన్ని ఉపయోగించుకొని గిరిజనుల భూములను ఆక్రమించు కొన్నారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి గిరిజనలకు న్యాయం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గిరిజనుల భూములు ఆక్రమించు కుంటున్నారని ఇలాంటి వారిపై ఎస్సీ ఎస్టీ కమిషన్ సైతం చేస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి టిడిపి యువ నాయకులు పివిఆర్ ఫంక్షన్ హాలుఅధినేత గణేష్ కిరణ్ పుట్టిన రోజు వేడుకలను అభిమానులు పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహిం చారు. కేకు కోసి ఒకరి నొకరు తినిపించుకొని పుట్టినరోజు శుభా కాంక్షలు తెలియజే శారు. ఇలాంటి పుట్టినరోజు వేడుక లను మరెన్నో జరుపు కోవాలని సేవా స్ఫూర్తి తో పలు కార్యక్రమా లను నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్న గణేష్ కిరణ్ కి శు భాకాంక్షలు తెలియజేశారు. కన్వీనర్ రాజశేఖర్, కౌలేపల్లి మాజీ సర్పంచ్ ఉరాతి చంద్ర, మనోహర్, కిరణ్ నాయుడు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, అంజి, జయ, పూర్ణ, చంద్ర, కేశవ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ సామాగ్రి విరాళం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు 50 వేల రూపాయల కంప్యూటర్ , సామాగ్రిలను మండల పరిధిలోని తమడేపల్లి గ్రామానికి చెందిన హెచ్ లక్ష్మీదేవి హనుమప్ప రిటైర్డ్ లేట్ డిప్యూటీ తాసిల్దార్ మరియు హనుమక్క దొడ్డ హనుమప్ప కుటుంబీకులు 50వేల రూపాయల విలువగల కొత్త కంప్యూటర్ సామాగ్రి నీ తాసిల్దార్ లక్ష్మీనరసింహం, సిబ్బందికి విరాళంగా అందించారు. తాసిల్దార్ లక్ష్మీనరసింహం విరాళాలు అందజేసిన వారికి శాలువాతో పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది విరాళం అందించిన కుటుంబీకులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ విధుశేఖర భారతి తీర్థుల జయంతి ( వర్ధంతి)

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శారదా నగర్ లోని శ్రీ శృంగేరి శంకర మఠము శ్రీ విధుశేఖర భారతి తీర్థుల జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ హెడ్ తెలిపారు . వర్ధంతి సందర్భంగా మంగళవారం, ఉదయం 10గంటలకు శంకరాచార్యులు విరచితం స్తోత్రాలు పారాయణ, గణపతి, నవగ్రహ, ఆయుష్య హెూమం, పూర్ణాహుతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

పరిగి మేజర్ న్యూస్:మండలంలోని జంగాలపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు. సోమవారం పక్కా సమాచారం మేరకు దాడి చేశామన్నారు. వారి నుంచి రూ.20450 రూపాయల నగదుతో స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మరో ముగ్గురు పారిపోయారు త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పూర్వ వైభవం తీసుకొని వస్తాం..

### - సింగిల్ విండో అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

### - అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన మద్దెనకుంటప్ప

గుడిబండ మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు, ఎమ్మెల్సీకి మండల కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మద్దెనకుంటప్పకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో మొదటి పది స్థానాలలో నిలుపుతామని ఆయన తెలిపారు. గత తెదేపా ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అనంతరం 2019 ఎన్నికలలో గెలిచిన వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోయిందన్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్క నాయకునికి పదవులు వస్తాయన్నారు. అందులో భాగంగా కన్వీనర్ గా సేవలందించిన మ ద్దనకుంటప్పకు సింగిల్ విండో అధ్యక్షుడిగా ప్రభుత్వం పదవి బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ఏర్పాటు చేస్తామని అదేవిధంగా అమరా పురం మండల కేంద్రంగా వక్క మార్కెట్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మడకశిర నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సోలార్ ప్రాజెక్టును తీసుకువచ్చామని, జాతీయ రహదారులు ,అంతర్గత రహదారుల నిర్మాణాలకు కృషి చేస్తామన్నారు. గతం లో జగన్మోహన్ రెడ్డి ఎంతమంది పిల్లలు ఉంటే వాళ్లందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి, తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కరికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చి ప్రజలకు మోసం చేశారన్నారు..



2024 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ బాబు ఇచ్చినమాట ప్రకారం ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వాళ్లందరికీ తల్లికి వందనం ఇచ్చి మాట నిలబెట్టుకున్న ముఖ్యమం త్రిగా చంద్రబాబు నాయ్డుడు నిలిచారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంటి కార్యక్రమాలను ఇప్పటికే నెరవేర్చడం జరిగిందని,ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నా మన్నారు.. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోయినటువంటి కార్యక్రమాలను త్వరలో పాంప్లెట్లు వేయించి ప్రజలకు పంచిపెట్టి కార్యక్రమం చేస్తామని,. వైసిపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను అపద్దాలను రైతులు నమ్మవద్దని ఆయన తెలిపారు. గత వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులను పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగిందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, జడ్పిటిసి సభ్యులు అన్ని మండలాల కన్వీనర్లు, సహకార సంఘం అధ్యక్షులు, అన్ని అనుబంధ కమిటీ సంఘాల నాయకులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, డీలర్లు, టిడిపి జనసేన బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సుపరి పాలన సాధ్యం..

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం సోదనపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొనడం జరిగింది.గ్రామస్తులు టిడిపి నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. మొదటగా గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకులు అట్లే రామయ్య ఇంటిసమీపంలో నూతన గోకులం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, తల్లికి వందనం పథకాలు అమలు చేయడంతో మహిళలు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోదనపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డును ఏర్పాటు చేశామన్నారు.తాగునీటి సమస్య పరిష్కరించడంతో పాటు గ్రామంలో నెలకొన్న డ్రైనేజి వ్యవస్థ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.గతంలో అధికారంలో వున్న టిడిపి ప్రభుత్వం 6కోట్ల రూపాయలతో చెరువు మరవ నీటిపైన ఏటువంటి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తే 5ఏండ్ల వైసిపి ప్రభుత్వంలో దాని నిర్మాణం పై తీవ్ర నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలోని గ్రామాల్లో దాదాపు రూ.4,500 కోట్ల రూపాయలు వెచ్చించి, ప్రజల రహదారుల సౌకర్యం కొరకు సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. రైతులకు గోకులం షెడ్లు మంజూరు చేశామన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే దిశగా డ్రోన్ లు ఇస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ప్రతి విద్యార్థికి కూడా తల్లికి వందనం అందించిన ఘనత కూటమి ప్రభుత్వందే అని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ ,ఏపీఓ భాగ్యలక్ష్మి,ఈఓ దామోదర్ ,ఏఓ అన్వేష్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ,మాజీ జెడ్పీటీసీ శాలిని దొర, నాయకులు అట్లే రామాంజనేయులు, అమ్మలదిన్నె ఆదినారాయణ,అట్లే శ్రీనివాసులు, లాయర్ ఈశ్వర్ రెడ్డి,సొసైటిబ్యాంక్ ఛైర్మెన్ గుర్రం లక్ష్మినారాయణ, చెరువు ఆయకట్టు ఛైర్మెన్ బోయ సత్యనారాయణ, సీనియర్ నాయకులు మారుతి నాయుడు,చితంబరి దొర,కాయల అనీల్ కుమార్ యాదవ్ ,రమణయ్య యాదవ్ ,పట్నం నాగేష్ , మాసుల చంద్రమోహన్ ,బండి పరుశురామ్ ,డాల్ వీరనారాయణ,ఫక్రుద్దీన్ ,సురేంద్ర యాదవ్ ,కురుబ చౌడప్ప,లక్షుమయ్య,బోయ సుధాకర్ వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నేరాలపై అవగాహన : జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాలతో వివిధ పాఠశాలలు, కళాశాలలు, తదితర ప్రదేశాలలో చైతన్యం జిల్లా ఎస్పీ ,జగదీష్ ఆదేశాల మేరకు... గుంతకల్లు పట్టణం లోని పలు పాఠశాలలు, కళాశాలలు మరియు వివిధ ప్రాంతాలలో అవగాహన చేపట్టారు. గుంతకల్లు ఒన్ టౌన్ , టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల/కళాశాలల విద్యార్థులు నేరాల బారిన పడకుండా పోలీసులు అవగాహన చేశారు. "సురక్ష"ఎల్ఈడి, డిస్ప్లే బొలేరో వాహనాన్ని స్థానిక వాగ్దేవి పాఠశాల, కళాశాలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ %ఊ% బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఏపీకే, ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు).. గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

## గుండె నొప్పితో యువకుడు మృతి

### - రూరల్ పోలీసులు కేసు నమోదు విచారణ

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని గౌరవ హెూమ్స్ లో నివాసముండే బాబా(33) గుండె నొప్పితో మరణించాడు. ఇంట్లో ఉన్నవారు గుండె నొప్పితో బాధపడుతూ ఉండగా బాబా ను తీసుకొని ఆస్పత్రికి వెళ్ళగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాబా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు .గుండె నొప్పితో చనిపోవడంతో ఔట్ పోస్ట్ పోలీసుల సమాచారం మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు. తెలియజేశారు.

## అన్ని దానాలకన్న అన్నదానం మహా గొప్ప కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 93వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు, సుబ్బయ్య,హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కళ్యాణదుర్గం రోడ్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ నాయకత్వ లక్షణాల శిక్షణ వల్ల పాఠశాల పరిపాలన నాణ్యమైన విద్య 21వ శతాబ్దపు స్కిల్స్ తదితర అంశాలలో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణను ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని వారి వారి పాఠశాలల్లో అమలు పరచాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 గురు ప్రసాద్, అసిస్టెంట్ ఏ ఎం ఓ పణి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం 101 బిందెల నీటితో బొడ్రాయిని అభిషేకించిన గ్రామస్తులు..

మడకశిర మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా మడకశిర మండలం చందకచర్ల గ్రామ పంచాయతీ ప్రజలు గ్రామ రైతుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో వర్షం కోసం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం101బిందెల నీటి తో అభిషేకం జరిపి తదనంతరం గ్రామంలో వెలసిన ఆంజనేయ, శివుడు, బీరప్ప, పాతలప్ప, గంగ మ్మ, యల్లమ్మ, మారెమ్మ, చౌడ మ్మల ఆల యాలను సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి గోపూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# అనాదిగా న్యాయవాది వృత్తి కొన్ని సంపన్న వర్గాలకే పరిమితం..

### ఎం. కృష్ణప్ప, మాజీ జిల్లా న్యాయమూర్తి, అనంతపురం

అనంతపురం మేజర్ న్యూస్ : అనాదిగా న్యాయవాది వృత్తి కొన్ని సంపన్న వర్గాలకే పరిమితమని ఎం. కృష్ణప్ప, మాజీ జిల్లా న్యాయమూర్తి, అనంతపురం తెలిపారు. మనకు భారత రాజ్యాంగం 75 సంవత్సరముల క్రితం అమలులోకి వచ్చినది. చట్టం ఎదుట అందరూ సమానమే అని రాజ్యాంగం తెలియజేస్తున్నది. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు మరియు మేధావులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉన్నదని నేను తెలియజేస్తున్నాను. న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల సంఖ్య మనం ఒక్కసారి చూసినట్లయితే మనకు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు బడుగు బలహీన వర్గాలనుండి జనాభా ప్రకారం వారిని నియమించలేదు అని మనకు స్పష్టంగా తెలుస్తున్నది. చట్టాన్ని అమలు చేసే మొట్టమొదటి వ్యక్తులు అయినటువంటి హైకోర్టులు మరియు సుప్రీం కోర్టులలో బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన న్యాయమూర్తుల సంఖ్య అతి స్వల్పం. అగ్రవర్ణాల నుంచి వచ్చినటువంటి వారిని అధిక సంఖ్యలో న్యాయస్థానాలలో నియమించడం జరుగుతున్నది. ఈ మధ్యకాలంలో బడుగు బలహీన వర్గాల నుంచి లా డిగ్రీ పుచ్చుకొని న్యాయవాద వృత్తిలో ప్రవేశిస్తున్నటువంటి న్యాయవాదులకు అనేకమైనటువంటి ఆర్థిక పరిస్థితులు సహకరించక చాలా మంది న్యాయవాదులు న్యాయవాద వృత్తిని వదిలి వేరే పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న విషయం అందరికీ తెలిసిన నగ్న సత్యం. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులు తెలుసుకోవాలన్నా, అనుభవించాలన్నా వారిలో న్యాయవాదులు ఆ తదుపరి న్యాయమూర్తులు కావాలి. అంతేకాకుండా బడుగు బడుగు బలహీన వర్గాల నుండి ఉన్నత న్యాయస్థానాలలో వారి జనాభా ప్రాతిపదికన న్యాయమూర్తులుగా నియమించాల్సిన అవసరం అవశ్యం. కాబట్టి వైఎస్ఆర్సిపి ఎన్నికల ముందు నియమించిన మేనిఫెస్టో కమిటీలో నాకు ఒక సభ్యుడిగా గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారైన శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు నియమించడం జరిగినది. సదరు మేనిఫెస్టో కమిటీ సమావేశంలో నేను బడుగు బలహీన వర్గాలనుంచి వచ్చిన న్యాయవాదుల ఆర్థిక పరిస్థితులు కమిటీ ముందు ఉంచి సదరు న్యాయవాదులకు కనీసం నెలకు పదివేల రూపాయల చొప్పున న్యాయవాద వృత్తి ప్రారంభించిన నాటి నుంచి కనీసం మూడు సంవత్సరాల కాలం స్టైఫెండ్ చెల్లించగలిగితే వారికి న్యాయవాద వృత్తిలో స్థిరంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని, అంతేకాకుండా ప్రభుత్వం తరపున లా అకాడమీ ని స్థాపించి అటువంటి జూనియర్ న్యాయవాదులకు ట్రైనింగ్ తరగతులు నిర్వహిస్తే వారిలో నైపుణ్యం పెరిగి, జూనియర్ సివిల్ జడ్జీల నుంచి సుప్రీం కోర్టు జడ్జీల వరకు కూడా పదవులు పొందవచ్చునని సూచించడం జరిగినది. సదరు కమిటీ లోని సభ్యులు మంచి మనసుతో నా విన్నపాన్ని మన్నించి సదరు విషయాన్ని గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు అయినా శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం ఆయన దానికి సానుకూలంగా మంచి మనసుతో స్పందించి అటువంటి న్యాయవాదులకు నెలకు 5 వేల రూపాయలు చొప్పున "లానేస్తం" అనే ఒక పథకం ద్వారా అందిస్తానని ఒప్పుకోవడం, చెప్పినట్టు గా ఆ పతకాన్ని అమలు చేయడం అందరికీ తెలిసిన నగ్న సత్యం. ప్రస్తుత ముఖ్యమంత్రి గారైన గౌరవ శ్రీ చంద్ర బాబు నాయుడు గారు ఎన్నికల ముందు పై పతకం తను కూడా అమలు చేస్తానని, అంతేకాకుండా అర్హులైన న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయలు చెల్లిస్తానని మాట ఇవ్వడం, ఆ తదుపరి తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడం మంచి పద్ధతి కాదు. లా నేస్తం పథకాన్ని అమలు చేయకపోతే బడుగు బలహీన వర్గాల వారికి న్యాయవాదులుగా రాణించడం చాలా కష్టమైన పరిస్థితి. అంతేకాకుండా వారికి ప్రజాస్వామ్యంలో అతి ముఖ్యమైన న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తులుగా పదవులు పొందడం మరీ కష్టం అని మనందరికీ తెలిసిన విషయమే. కాబట్టి ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి గారికి బడుగు బలహీన వర్గాలపై నిజమైన ప్రేమ, అభిమానం ఉంటే తమ ప్రభుత్వం పక్కన పెట్టినటువంటి లా నేస్తం అనే పథకాన్ని వెంటనే అమలు చేయడానికి చర్య తీసుకుని అర్హులైన జూనియర్ న్యాయవ్యాధులకు నెలకు పదివేల రూపాయల చొప్పున వారు వృత్తిని ప్రారంభించిన నాటి నుంచి కనీసం మూడు సంవత్సరాల వరకు చెల్లించే సదుపాయం కల్పించి, ప్రభుత్వం తరపున ఒక లా అకాడమీని ప్రారంభించి బడుగు బలహీన వర్గాల న్యాయవాదుల కు తగు శిక్షణ కల్పించి వారికి కూడా అన్ని న్యాయస్థానాలలో వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి వారిని కూడా హై కోర్టు మరియు సుప్రీం కోర్టులలో న్యాయమూర్తులుగా సేవ చేయడానికి అవకాశం కల్పించాలని నేను ఒక మాజీ జిల్లా న్యాయమూర్తిగా విన్నవించుకుంటున్నాను.

## ఘనంగా బాలయ్య సతీమణి వసుంధర దేవి జన్మదిన వేడుకలు..

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి జన్మదినం పురస్కరించుకొని స్థానిక పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో సోమవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు వారు మెచ్చిన కథానాయకుడు ప్రజానాయకుడు బాలయ్య కు సహధర్మచారిణి ఆయన అన్ని విజయాల్లో కీలక భాగస్వామ్యం పోషించి నందమూరి కుటుంబం ఉన్నతి కి దోహదపడిన ఉత్తమ ఇల్లాలు వసుంధర దేవి అని కొనియాడారు. నందమూరి బాలకృష్ణ గెలుపుకు నియోజకవర్గం లో తిరిగి ప్రజలతో ముఖ్యంగా మహిళల తో చాలా మంచిగా మెలిగారని పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు వసుంధర దేవి చేపట్టి పుర ప్రజలకు ఆడపడుచు గా ఆదరణ అందుకున్నారని జన్మదినం సందర్భంగా ఆమెకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్ను ప్రసాదించి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట ఆంజినప్ప, పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సునీత, నాగేంద్రమ్మ, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి, రూరల్ కన్వీనర్ రాము, ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రామాంజనేయులు , టీడీపీ సీనియర్ నాయకులు ఆర్.ఎమ్.ఎస్. షఫీ, భాస్కర్, అమర్ నాథ్, మంగేష్, లీగల్ అధ్యక్షుడు శివ శంకర్, దుర్గా నవీన్, రమణ, టింబర్ రాజు, హనుమంతు, అంజి, యుగంధర్, అమీన్, భార్గవ్, శ్రీనివాసులు, రవీంద్ర, రవి, సిరివెల రవి, అన్వర్, గంగాధర్, సీనా పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి మాజీ మంత్రిని కలిసిన రాష్ట్ర కార్యదర్శి

తాడిపత్రి, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు ఆలూరు రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

